Regd. No. M. 1118.

సంపుటం 48 సంచిక 177

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి!!
విడువకుండా ప్రతివారము చదవండి.

ఆంధ్రపత్రిక

301409

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

లలిత కోకిల
అగరువత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్స్,
బెంగుళూరు-2

గురువారం 28-9-1961 ★★★ THE ANDHRA PATRIKA · MADRAS 6 పుటలు 7 నయాపైసలు

హామర్షెల్డ్ విమానప్రమాదంపై అంతర్జాతీయదర్యాప్తు అవసరం

సమితి ఎజెండాలో చేర్చాలని భారత్ సహా 4 రాజ్యాల అభ్యర్థన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 28:

శ్రీ హామర్ షెల్డ్ విషాదమరణానికి కారణమైన విమాన ప్రమాదం ఏ పరిస్థితులలో సంభవించిందో ఒక నిష్పాక్షిక అంతర్జాతీయసంఘంచేత సమగ్రంగా దర్యాప్తు చేయించాలని ఘనా, భారత్, ఐక్య అరబ్బురిపబ్లిక్, వెనెజులా సమష్టిగా రాత్రి సూచించాయి.

యూనత్సిపంచాన్నీ కలవరపరిచిన ఈ దురంతాన్ని గురించి ఇటువంటి దర్యాప్తు జరిపించటం సమితికి విధాయకమనీ, కనుక సర్వప్రతినిధిసభ ఈ అంశాన్ని, అత్యవసరమైనదిగా పరిగణించి తన అజెండాలో చేర్చుకోవాలనీ ఈ దేశాలు ప్రతిపాదించాయి.

ఈ ప్రతిపాదనతోపాటు పంచిపెట్టిన వివరణ పత్రంలో ప్రతిపాదకులు ఇట్లా పేర్కొన్నారు: ఇటువంటి దర్యాప్తు వెన్వెంటనే జరగవలెనని సర్వప్రపంచ ప్రజా కోరుతున్నది. ఈ విషాద సంఘటన పరిగ్గా ఏ పరిస్థితులలో జరిగిందో ఈ దర్యాప్తులో కనుగొనాలి.

ప్రధాన కార్యదర్శి ప్రభృతులు ఎన్ జిలానుంచి ఎన్నో లాకు రాత్రివేళ తనుబంధాలు బస్తూ, ముందుజాగ్రత్తలూ లేకుండా ప్రయాణం కావటం తప్పనిసరిఅయిన పరిస్థితులేమిటో, ప్రమాదానికి దారితీసిన ఇతర సంగతి సందర్భాలేమిటో స్పష్టంగా తెల్పాలి.

మనమాట్లాడ్డం.....

ఎప్పుడే! అపథ్యం ఏం చెయ్యలేదండి. కూడని తిన్నేమీ తినాలేదూ-మీ రామధ్య పూళ్లో లేరు చూడండి-అపుడు ఒంట్లో నలతగా వుంటే దర్యాప్తుపతి కెళ్ళి కానిని మందునీళ్లు తీసుకున్నా-అదుగో దాటినుంచి ఇలా "తీసుకుంటున్నా-"

కార్పొరేషన్ లో టైపురైటరుమాయం

పోలీసుల దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 27:— మునిసిపల్ కార్పొరేషన్ టైపిస్టు గది నుంచి అయిదు టైపురైటర్లు గమ్మత్తుగా మాయమైనట్టు తెలుస్తోంది. శనివారం రాత్రి, ఆదివారం రాత్రి జరిగిన ఈ చోరీ గూర్చి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేషన్ హాలుప్రక్కన వున్న గోడౌన్ కార్పొరేషన్ బంట్రోతు మూసయ్య అనేవారు వెళుతూవుండగా ఆదివారం ఉదయం ఈ విషయం బయటపడినట్టు పోలీసులద్వారా తెలుస్తోంది.

సీరింగ్‌వద్ద చచ్చి పడిఉన్న డ్రైవరు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 28: మోటారు డ్రయివర్ ఒకడు స్టీరింగ్ వద్దనుండు చచ్చిపడివుండటము నిన్న ఆగిన్ రోడ్‌లో కొంత సంచలనము కలిగించింది.

ఒక కంపెనీ భాగస్వామి తాలూకు కారును డ్రయివరు సిద్దిక్ మహమ్మద్ ఉదయం 10-30 లకు సెవాయ్ హోటల్ ముందు ఆపినట్లు తెలుస్తున్నది. ఈ డ్రయివరు వయస్సు 60 విత్తు వుంటాయి. మధ్యాహ్నం 1-45 లకు భోజనాలవేళ అయినందున హోటల్ నౌకరు ఒకడు కారును అక్కడనుంచి అడ్డుతీయమని చెప్పడానికివచ్చి చూసేసరికి డ్రయివరు స్టీరింగ్ ముందు కాళ్ళతో నిలోచి పడివున్నాడు.

పోలీసులువచ్చి పంచనామా చేసి మృతదేహమును మరణించినట్లు తేల్చి శవాన్ని బంధువులకు అప్పగించేశారు.

మునుపటి ఆమోదించక పోవచ్చును.

శ్రీ॥ శ్రీ॥ శ్రీ డాగ్ హామర్ షెల్డ్ స్థానే తాత్కాలికంగా సమితి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే ప్రయత్నం ఇవాళే జరగవచ్చని విశ్వసనీయవర్గాల వారు గతరాత్రి యిక్కడ చెప్పారు.

లాబీవర్గాలలో సంప్రతింపులు చురుగుగా సాగుతున్న దృష్ట్యా, ప్రధాన కార్యదర్శి ఎన్నిక పథకాలు మారే అవకాశము చివరి క్షణందాకావుందని కూడా పైవర్గాలవారు నొక్కివక్కాణించారు.

ప్రస్తుత సర్వప్రతినిధి సభాధ్యక్షుడైన టునీసీయా ప్రతినిధి శ్రీ ఎం. మోంగిస్టి మ్మను సమితి తాత్కాలిక ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోవడానికి (నోటుచేయడానికి) 8 దేశాల ప్రతినిధులు హామీ యిచ్చారని విశ్వసించబడుతున్నది.

శ్రీ మోంగిస్టి మ్మవ్యతిరేకంగా ఇజ్రేల్ ప్రతినిధివర్గం నేటిరాత్రి లాబీవర్గాల్లో తీవ్రప్రచారం సాగిస్తున్నది.

సమితి కొత్త కార్యదర్శి పదవికి ప్రతిపాదన

వచ్చేవారం జరగవచ్చునని భద్రతామండలి అధ్యక్షుని సూచన

ఐక్యరాజ్యసమితి, (న్యూయార్క్), సెప్టెంబర్ 28:

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి నియామకానికి సమితి సర్వప్రతినిధి సభలో వచ్చేవారంలో లాంఛనంగా ఒక ప్రతిపాదన చెయ్యబడవచ్చునని భద్రతామండలి అధ్యక్షుడు శ్రీ నాథన్ బార్నెస్ (లైబీరియా) నిన్న వెల్లడించారు.

ప్రధాన కార్యదర్శి నిర్ణయం పన్నుగా జరిగిపోగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించి, శుక్రవారంనాడు స్వీడన్‌లో శ్రీ హామర్ షెల్డ్‌కు అంత్యక్రియలు జరిగేవరకు ఏ చర్యను తీసుకోడానికి కొందరు సభ్యులు సంసిద్ధులు కావడంలేదని తెలియజేశారు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, రష్యాదేశాల ప్రతినిధులు శ్రీ బార్నెస్ అధ్యక్షతను మొన్న రాత్రి జరిపిన సమావేశం గురించి వెలువడిన కొన్ని వార్తలలో రష్యా వైఖరి అపార్థం వచ్చేటట్లు పేర్కొనబడిందని అభిజ్ఞవర్గాలు తెలియజేసినవి.

సమితి కార్యాలయం పని ప్రసుతానికి కొనసాగేందుకై కార్యదర్శి త్రియవియామక పథకాన్ని పరిగణించి శ్రీ కోరిన్ (రష్యా) స్వయంగా ఒక ప్రతిపాదనచేసి వుండలేదని, ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు అభిలషిస్తున్నవని మాత్రమే ఆయన చెప్పినారని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

భద్రతామండలి సభ్యురాలు సింహళము, జనవరి 1 నుండి మండలి సభ్యులు కాబోతున్న ఘనా భారతదేశాన్ని సమర్థిస్తున్నారు.

ఈ సమస్యను పరాజారి సమితి సర్వప్రతినిధి సభకు తీసుకొనివెడితే సోవియట్ వర్గమును సమర్థించాలని అనుకుంటున్నట్లు ఈ తటస్థరాజ్యాలు ఒక సూచనను వదలినట్లు చెప్పుకుంటున్నారు.

ఇది మండలికి సంబంధించిన విషయమని భారతి రాజకీయవేత్తలు చాలా రోజులనుంచి ప్రపేటుగా అంటున్నారుగాని అసెంబ్లీ చర్యను నిరోధించే సూచనలు కనబడటములేదని తెలపనుకు సమాలోచనలు సాగిస్తున్నవారి సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తోంది.

సోవియట్ ఆమోదము లేకపోయినా ఈ పదవిని నిర్వహించుటకు సిద్ధముగా వున్న శ్రీ సీకిమ్ భారతదేశమువంటి తటస్థరాజ్యాల మద్దతులేకుండా ఈ తాత్కాలిక పదవికి అసెంబ్లీ నియామక

'రాజకీయాలు దుష్టుల అంతిమశరణ్యం'

—ఆచార్య కృపలానీ వ్యాఖ్య

బొంబాయి, సెప్టెంబర్ 27:— 'రాజకీయాలు దుష్టుల చివర శరణ్యగతా?'

నేటి సాయంత్రం విక్టోరియా జ్యూబిలీ టెక్నికల్ ఇనస్టిట్యూట్ విద్యార్థుల సమావేశంలో ఆచార్య జె. బి. కృపలానీకి ఈ ప్రశ్న ఎదురయింది.

'రాజకీయాలు' అనే విషయంపై ప్రసంగించవలసిందిగా విద్యార్థులు శ్రీ కృపలానిని కోరారు. రాజకీయాలంటే ఏమిటో నిర్వచించవలసిందిగా శ్రీ కృపలాని ఒక విద్యార్థి నుద్దేశించి అడిగారు.

విద్యార్థి: 'రాజకీయాలు గుండ్లకు అంతిమ శరణ్యగతియని ఒకరు నిర్వచించారు.'

శ్రీ కృపలాని: 'గాంధీజీ రాజకీయవాది కాదా?'

సభాసదులలో కొందరు: కాదు. ఆయన మన జాతిపితా.'

శ్రీ కృపలాని: గాంధీజీ ఒక మంచి రాజకీయవాదిగా వుంటూ మన కొక జాతిగా తీర్చిదిద్దారుకనుక వారిని మనం 'జాతిపితా' అని పిలుస్తున్నాము. రాజకీయాలను తమ జీవితంలో ఒక భాగంగా గాంధీజీ యాపాందించుకున్నారు. రాజకీయాలలో మంచివో, చెడువో మీరు ముందు తెలుసుకోవాలి. కేవలం రాజకీయాలనే జీవనోపాధిగా చేసుకుని, ఇంకొకరివిరోధ పెత్తనం చేలాయించటమూ కుట్ర రాజకీయాలు. దేశసేవకు తమను తాము అంకితం చేసుకోవడం మంచిరాజకీయాలనబడతాయి. దేశ సంపదకు, దేశాభివృద్ధికి పాటుపడే ప్రతి పౌరుడూ, మంచి రాజకీయవాదే. అయితే మన మిత్రుడు (విద్యార్థి) రాజకీయాలు గుండ్ల అంతిమ శరణ్యగతి యని ఎందుకంటున్నాడు? దానికి కారణం మన రాజకీయవాదుల్లో చాలా మంది మరి.....'



చక్కెరధరలపై కంట్రోలు రద్దు: ఉత్పత్తికూడా 1/10 వంతు తగ్గింపు

కేంద్ర ఆహారమంత్రి పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:

అంతర్రాష్ట్ర రవాణాపైఉన్న నిర్బంధాలతోసహా చక్కెర పంపిణీ, ధరలపైగల కంట్రోళ్లను తక్షణం తొలగించాలని భారతప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ప్రకటించారు.

ఈ నిర్ణయాన్ని అమలు జరుపటానికి ఆర్డినెన్స్ జారీ అవుతున్నది. శ్రీ పాటిల్ చేసిన యితర ప్రకటనలలో ఉత్పత్తి పెంపుదలకుగాను పంచదార పరిశ్రమకు యిచ్చిన పన్ను రాహితీని రద్దు చేయడం, 1960-61 లోని ఉత్పత్తి స్థాయికి పదిశాతం తక్కువగా ఫ్యాక్టరీవారీగా (క్రొత్త ఫ్యాక్టరీలకు తప్ప) ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించటం లాంటివి ఉన్నాయి.

చక్కెర అపరిమితంగా ఉత్పత్తి కావటం మూలంగా దేశంలో విరుద్ధ క్లిష్ట పరిస్థితిని తక్షణంగా పరిశీలించిన మీదట మంత్రివర్గం యీ నిర్ణయాలు తీసుకున్నది. వీటిని తక్షణం అమలు జరుపటానికి ఆర్డినెన్స్ జారీ అవుతున్నది.

పంచదార కంట్రోళ్లను 1958 నుంచి వివిధదశల్లో ప్రభుత్వం విధించింది. అప్పట్లో పంచదారకుగల లోటు పరిస్థితులను పురస్కరించుకొని తాత్కాలిక చర్యలుగా ప్రభుత్వం యీకంట్రోళ్ళను విధించటం జరిగింది. చెరుకు కనీస ధరను పెంచి, యీ పరిశ్రమకు పన్ను రాహితీలను అనుమతించిన ఫలితంగా 1958-59 లో 19 లక్షల టన్నులున్న ఉత్పత్తి 1959 60 లో దాదాపు 24 లక్షల టన్నులకూ 1960-61లో దాదాపు 30 లక్షల టన్నులకు పెరిగింది.

చక్కెర విషయంలో ప్రభుత్వం అనుసరించ నున్న నూతన విధానాన్ని విలేఖరులకు వివరిస్తూ, దేశంలో కావలసినంత సరుకు నిలవ ఉన్నందువల్ల పంచదార కొనుగోలు ధర పెరగటానికి అవకాశం లేదని శ్రీ పాటిల్ చెప్పారు. పంచదార స్వేచ్ఛగా అమ్మకం కావటానికి తగు పరిస్థితులు కల్పించాలని నిర్ణయించినట్లు శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

సంవత్సరం ఆరంభంలో మామూలుగా అయిదులక్షల టన్నులు నిలవ లేలుతూ ఉండగా, 1961 నవంబరు 1న ఆరంభం కావలసిన సీజన్‌లో ప్రారంభ నిలవ 11-12 లక్షల టన్నులు దాకా ఉండగలదని అంచనా వేశారు. ఈ నిలవ దేశంయొక్క అవసరాలుపోగా యింకా ఎడులక్షల టన్నులు మిగులు చూపుతున్నది. భారతదేశం యిప్పుడు ఏటా 6-7 లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేయగల స్థితిలో ఉన్నందువల్ల యీ కంట్రోళ్ళను, తొలగించటం జరుగుతున్నది.

ప్రభుత్వం తీసుకున్న యీ నిర్ణయం వల్ల పంచదార కొనుగోలు ధరలు ఏమాత్రంపెరిగే అవకాశం లేదనీ పైపెచ్చు యీ ధరలు దగ్గటానికి వీలున్నదనీ శ్రీ పాటిల్ చెప్పారు.

పంచదార ఫ్యాక్టరీల ఉత్పత్తి లక్ష్యాన్ని పదిశాతం తగ్గించటానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వివరిస్తూ, దేశంలో పంచదారవాడకం ఏటా 21 లక్షల టన్నులకుమించి పెరగలేదనీ, యిప్పుడీ కంట్రోళ్ళను తొలగించటం వల్ల యీ వాడకం మహా పెరిగితే యింకో రెండులక్షల టన్నులు పెరగవచ్చునని కేంద్రమంత్రి తెలిపారు.

దని మంత్రి హామీ యిచ్చారు.

"ఫ్యాక్టరీలనుంచి పంచదారను విడుదల చేయటానికి అనుసరిస్తున్న కంట్రోలు పద్ధతి, ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు శ్రేయస్సు దృష్ట్యా, ధరలను క్రమబద్ధం చేయటానికి అత్యంత ప్రధానమైన యంత్రాంగంగా పరిగణిస్తున్నందువల్ల దానిని యథాతథంగా నిలిపి ఉంచటం జరుగుతున్నది" అని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తీసుకున్న యీ నిర్ణయాన్ని అనుసరించి సక్రమ వ్యాపారస్థులకు యిస్తున్న పంచదార కోటా పద్ధతిని గూడా రద్దు చేస్తున్నారు.

ఈ చర్యలవల్ల ఫ్యాక్టరీలలోగల విపరీతమైన పంచదార నిలవలు తగ్గటానికి దోహదం ఏర్పడుతుందని అశిస్తున్నారు.

హ్యూబా తెరువాత ప్రపంచం అంతటిలోను యిప్పుడు భారత దేశంలోనే పంచదార విస్తారంగా నిలవఉన్న కారణంచేతి, పంచదార స్వేచ్ఛగా అమ్మకం కావటానికి తగు

అమ్మకపు పన్ను ఎగవేత కేసులు

ఆచూకీ యిచ్చిన వారికి బహుమతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 28 అమ్మకపుపన్ను ఎగవేతకు సంబంధించిన అభియోగాలను ఆచూకీ తీయటంలో తగు విధమైన సమాచారం యిచ్చేవారికి తక్కువకాకుండా యితరవిధాల సహాయంచేసేవారికి బహుమతులు యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వోద్యోగులు కాని వారికే యీ బహుమతి ప్రదానం జరుగుతుంది.

అయితే అట్లా యిచ్చిన సమాచారం మూడు వేలరూపాయలకు పైచిలుకే అమ్మకపుపన్ను విధించటానికి దోహదం కలిగించే సందర్భాలలో మాత్రమే యీ బహుమతులు లభిస్తాయని ప్రభుత్వం నేడిక్కడ జారీచేసిన పత్రికాప్రకటన విశదం చేసింది. ప్రతి అభియోగంలోను ఆ విధంగా రాబట్టిన అదనపు ఆదాయంలో రెండు శాతం చొప్పున యీ బహుమతులను నిర్ణయించవచ్చు. ఆ చూకీల ప్రాతిపదికపై మదింపు వేయబడిన పన్నుల దృష్ట్యా మాత్రమే యీ బహుమతులనుమంజూరు చేస్తారు.

వాణిజ్యపన్నుల శాఖ అజమాయిషీలోని చటాలను పురస్కరించుకొని 'యావ్యక్తులు యిచ్చే సమాచారము, సహాయాల ప్రాతిపదికపై అభియోగాల ఆచూకీకి బహుమతులు యివ్వబడతాయని యీ ప్రకటన పల్లడించింది.

తెలంగాణా అభ్యర్థుల నిర్ణయానికి 9 సూత్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 27:

తెలంగాణాప్రాంతంలో కాంగ్రెసు అభ్యర్థులను సిఫార్సు చేసేటప్పుడు, ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం కొన్నిసూత్రాలను దృష్టిలో వుంచుకోవాలని అభ్యర్థిస్తూ, తెలంగాణా ప్రాంత కాంగ్రెసు కార్యవర్గం నేటి సాయంత్రం శ్రీ మీర్ అహ్మద్ ఆలీఖాన్ అధ్యక్షతన సమావేశమయి తీర్మానించింది.

అధ్యక్షులు గానుండా, మరి 14 మంది సభ్యులు సమావేశానికి హాజరయినారు. ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, కాంగ్రెసు శాసనసభాపక్ష ఉపనాయకుడు శ్రీ పి. నరసింగరావు కూడా సమావేశంలో పాల్గొన్నారు. తీర్మానాన్ని ఆమోదించిన పిదప సమావేశం కొలనిర్ణయంలేకుండా వాయిదాపడింది.

ప్రదేశ్ ఎన్నికల సంఘం ఈ క్రింది సూత్రాలను గమనించాలని కార్యవర్గం సూచించింది.

(1) ఇప్పుడు సభ్యుడుగా వున్న అభ్యర్థికి మెజారిటీ వోట్లువచ్చి, జిల్లా సంఘం, పరిశీలకులు ఏకగ్రీవంగా సిఫార్సు చేసినట్లయితే ఎట్టి అభ్యంతరమూ చూపక ఆ అభ్యర్థికి టిక్కెట్టు ఇవ్వాలి.

(2) ఇప్పుడున్న సభ్యునికి మెజారిటీ వోట్లువచ్చి, జిల్లాసంఘం, పరిశీలకులు లేక పీఠాధిపతులలో కొంతమంది ఆ అభ్యర్థిని కారణాలు చూపకుండా నిర్ణయించకపోతే, ఆ అభ్యర్థికే టిక్కెట్టు యివ్వాలి. అభ్యర్థిని నిర్ణయించకపోవడానికి కొన్ని కారణాలు చూపినట్లయితే, అవి పరిశీలించదగ్గవో కావో ఎన్నికల సంఘం గమనించవలసి వుంటుంది.

(3) ఇప్పుడున్న సభ్యుడు తనకు అత్యధికమయిన వోట్లు వచ్చాయని అంటూ, పరిశీలకులకు, జిల్లాసంఘానికి మధ్యవోట్ల విషయంలో వారిలోవారికి భేదాభిప్రాయాలున్నప్పుడు, వోట్లకు సంబంధించినవారి సమాచారాన్ని త్రోసివేయాలి. ఎందువల్ల నవగా సిఫార్సు విషయంలో మరి భేదాభిప్రాయాలవెనుక వర్గతత్వం, పక్షపాతి వైఖరి వుండవచ్చు. వోట్లు విషయంలో అది పనికిరాదు.

(4) ఇప్పుడు సభ్యత్వమున్నవారు మహిళగాని, లేక మైనారిటీ వర్గపు వ్యక్తిగాని అయితే, వారికి మెజారిటీ వోట్లు రాకపోయినా టిక్కెట్టు నుంజూరు చేయవలసి యుంటుంది.

అయితే ఆ అభ్యర్థి గెలుపొందడానికి ఏమాత్రం అవకాశాలు లేకపోయినా, లేక వారికి అభ్యర్థిత్వం యివ్వడంవల్ల కాంగ్రెసు ప్రతిష్టకు దెబ్బ వాటిల్లే ప్రమాదమున్న, వారికి టిక్కెట్టు యివ్వడానికి వీల్లేదు.

(5) ఇప్పటిసభ్యులు మహిళయునూగాక, మైనారిటీ వర్గపు వ్యక్తియునూగాకుండావుండి, మెజారిటీవోట్లుకూడా రాకపోయినప్పటికీ, ఆ వ్యక్తిని నిర్ణయిస్తూ, అందుకుగల కారణాలను జిల్లా సంఘం, పరిశీలకులు వివరించినట్లయితే, ఆ కారణాలు సంతృప్తికరంగావుంటే అభ్యర్థి నిర్ణయించేది లేదీ ఎన్నికల సంఘం నిర్ణయించాలి.

(6) ఇప్పుడు సభ్యత్వమున్నవ్యక్తి మహిళయునూగాక, మైనారిటీ వ్యక్తియునూగాక, మెజారిటీ వోటు కూడా రాకుండా వుండినప్పటికీ, జిల్లాసంఘం, పరిశీలకులు ఆ వ్యక్తిని ఏకగ్రీవంగా సిఫార్సుచేస్తే, ఆ అభ్యర్థికి టిక్కెట్టు నుంజూరు చేయవలసి వుంటుంది.

(7) ఇప్పుడు సభ్యులుగా ఎవరూ లేకపోతే, మెజారిటీవోట్లు వచ్చిన వ్యక్తికి అభ్యర్థిత్వంయివ్వాలి. టిక్కెట్టు యివ్వడంవల్ల కాంగ్రెసు ప్రతిష్టకు భంగం వాటిల్లితేతప్ప, పరిశీలకుల జిల్లా సంఘపు అభిప్రాయాన్ని దృష్టిలో తీసుకోనవసరంలేదు.

(8) అభ్యర్థిత్వాన్ని ఒక మహిళకు గాని, లేక మైనారిటీ వ్యక్తికిగాని యివ్వదలచినట్లయితే, సంతృప్తికరంగా తమ విధి నిర్వహించని సభ్యుల నియోజక వర్గాలలో వారికి టిక్కెట్లు యివ్వవచ్చు.

(9) ఇదివరకు కాంగ్రెసులోవుండి, ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీ చేసిన గెలిచినట్లయితే, ఓడిపోయిన వ్యక్తి ఆ నియోజకవర్గంలో సభ్యుడుగా నిర్ణయించాలి

మేనాటి టొబాకు, తేమ కిరోన్న పరిగణ ఆంధ్రప్రదేశమందలి, గుంటూరు, కృష్ణా, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలు, వర్షపునీటి పొగాకుపండుకు అత్యుత్తమంగా తగినప్రదేశాలు అందువలనే ఆంధ్రదేశం బహుళ్యంగా పొగాకు పండుకు చాలా ముఖ్య కేంద్రస్థానమైయున్నది. ఇది, ధారవదేశమందలి మొత్తం పొగాకుపండులో 40% ధారవదేశపు వర్షినియా పొగాకు 90% పండించబడుతున్నది.

పొగాకు గాదు... 4



పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

బొంబాయి-57
'భారతదేశమందు' ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-704 TEL Greens' Advtg.

రు. 6 కే రిస్టువాచీ!

15 జ్యాయలున్న రిస్టు వాచీలు 5 సంవత్సరాలు గలవి—రెయిన్ పద్ధతిన రు. 6/—లకే వస్తుంది. పోస్టేజి అదనం. ఇంగ్లండులో పెద్ద అక్షరాల్లో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers,
(A.P-M) Faridabad, (Punjab.)

రోజా పుష్ప లేహ్యము

అతిశీఘ్రం, గర్భవాతం, మలబద్ధకం, హారింపి తక్కువగా విరోచనము జీర్ణశక్తిని వృద్ధి కలిగించును. 15 మం॥ రబ్బరు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కార్యాలయాలు, కాందరు ఉచితం.

పి. శి. ఏ. అందు కో, ఆయుర్వేద సమాజం, పెరిదపి, నెల్లూరు జిల్లా.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఆనకట్ట)

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 200 హెచ్. టి. డ్రైవర్ల ఉద్యోగములకు యీ దిగువ తెలుపబడిన స్థలములలో ఆయా తేదీలయందు అనుభవము & పూర్వికారము గల హెచ్. టి. డ్రైవింగు లైసెన్సు గల అభ్యర్థులు యీ దిగువ పంతకముదారులివద్ద స్వయముగా ఇంటర్వ్యూకు హాజరు కాగోరబడుచున్నారు.

ఉద్యోగము	జీతం స్కేలు	ఇంటర్వ్యూ స్థలం	ఇంటర్వ్యూ తేదీ మరియు కాలము
హెచ్. టి. డ్రైవర్లు	75-5-90	సబ్ డివిజనల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి, విశాఖపట్నం.	29-9-61 మరియు 30-9-61 లలో ఉ॥ 10-30 నుండి సా॥ 5 గంటల వరకు

రూల్సుప్రకారం కఱవు బత్తెములతో గూడ, ప్రాజెక్టు మరుతులప్రకారం ఉచితంగా క్వార్టర్సు, వైద్య చికిత్స మరియు నీటి సరఫరా యివ్వబడును.

కె. వి. ఆర్. చౌదరి,
ఎంప్లాయిమెంటు & ఎక్స్ ఆఫీషియో పర్సనల్ ఆఫీసరు,
నాగార్జునసాగర్.

టెండరు నోటీసు

రాజంపేట పంచాయితీ పరిధిలో యీ క్రింది కనుపరచిన పనులు ఎస్టిమేటు మేరకు పనులు చేయుటకు 5-10-61 తేది సాయంత్రం 4 గంటల వరకు రాజంపేట పంచాయితీ ఆఫీసుయొద్ద శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే సీలువేసిన టెండర్లు తీసుకోబడును. అదేరోజు సాయంత్రం 4½ గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున టెండర్లు తెరువబడును. సకాలమునకు రాని టెండర్లు, ధరావత్తు లేని టెండర్లు అంగీకరించబడవు. కండీషనులు, యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు.	రు.
1.	పంచాయితీ పార్కునుండి వంకదారివారి తోట వరకు సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట	2500/-	125/-
2.	ఆర్లాటివాండ్ల వీధి రోడ్డు సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట	1700/-	85/-
3.	మహమ్మద్ ఖాశీం యింటియొద్దనుండి, చిన్నరెడ్డి బాగయ్య యింటివరకు సిమెంటు కాంక్రీటు రోడ్డు వేయుట	2100/-	105/-
4.	పాతపల్లె హరిజనవాడ మెయిన్‌రోడ్డునుండి మాతమ్మ గుడివరకు	1800/-	90/-
5.	బారపరెడ్డిపల్లెలో స్త్రీలకు దొడ్డి కట్టించుటకు	2500/-	125/-
6.	ఫతూర్ సోడి సోడా ఫాక్టయొద్ద కల్వర్టు రిపేరీ చేయుట	500/-	25/-

యస్. తిమ్మారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, రాజంపేట పంచాయితి.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు, యీ క్రింది పంతకముదారునిచే, పి.డబ్ల్యు.డి. లో రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండియూ, పేరుగల ధరముల నుండియు, సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు	కుమూరు ఖరీదు	ఎర్నెస్టు మొత్తము (పని విలువలో సుమారు 1%)	టెండరు ఫారము వెల	పని పూర్తికావలసిన కాలం
కొత్తగూడెం కాలరీలలో, వెంకటేశ్ గని ప్రాంతములో తక్కువ ఆదాయంగలవారి ఇండ్లపథకం క్రింద గని పనివార్లకు యిండ్లు కట్టుట				
గ్రూప్ I 200 నెంబర్లు	3,14,000/-	3,140/-	5/-	టెండరు
గ్రూప్ II 200 ,,	3,14,000/-	3,140/-	5/-	అంగీకరించిన
గ్రూప్ III 200 ,,	3,14,000/-	3,140/-	5/-	18 నెలల్లోగా
ఎల్లందువద్ద ఎల్లందు కాలరీస్‌నందు తక్కువఆదాయం గలవారి ఇండ్లపథకం క్రింద గనిపనివార్లకు యిండ్లు కట్టుట				
గ్రూప్ I 200 ,,	3,14,000/-	3,140/-	5/-	do
గ్రూప్ II 200 ,,	3,14 000/-	3,140/-	5/-	do
గ్రూప్ III 183 ,,	2,87,310/-	2,873/-	5/-	do

1. టెండర్లను 23-10-61 వ తేదీ మ॥ 5 గంటలవరకు అందుకోబడును.
2. టెండర్లను 26-10-61 వ తేదీ మ॥ 4 గంటలకు తెరువబడును.
3. షెడ్యూల్ ఆఫ్ క్వాంటిటీస్ మరియు స్పెసిఫికేషనులుగల టెండరు ఫారములు కావలసినవారు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మెహర్ మంజిల్ ఖైరతాబాద్ (పి.ఓ.) హైదరాబాద్-4, (ఎ పి); మరియూ పే మాస్టర్, కొత్తగూడెం కాలరీస్ (పి.ఓ.)., వారి ఆఫీసులందును, ఏజెంటు, కాండూరు డివిజన్, చెల్లంపల్లి పోస్టువారి వద్దనుండియూ, పనిదినములలో, ఆఫీసు వేళలలో ఉ॥ 8 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు, పై తెలిపిన టెండరు విలువ చెల్లించి, 20-10-61 వ తేదీవరకు పొందవచ్చును.
4. ఎర్నెస్టు మొత్తము పే మాస్టర్, కొత్తగూడెం కాలరీస్ పి.ఓ., లేక, ఏజెంటు, కాండూరు డివిజన్, చెల్లంపల్లి పోస్టువార్ల వద్ద రొఖముగానూ గాని, గవర్నమెంటు సెక్యూరిటీలుగానూ గాని, చెల్లించి పొందిన రసీదును టెండరుకు జతపర్చి పంపవలెను. అట్లు పంపనంతట, టెండర్లు చెల్లవేరవు.
5. విజయము పొందిన టెండరును, పని విలువపైన సుమారు 1% అదన ఎర్నెస్టు మొత్తముగా, అగ్రిమెంటు పంతకం చేసేప్పుడు చెల్లించవలెను.
6. పై పని ఎం. డి. ఎస్. ఎస్. ప్రకారము జరుపవలెను.
7. ఈ క్రింది పంతకముదారు యే కారణములు తెలుపకే యే టెండరునైనను పూర్తిగా లేక కొంత అంగీకరించుటకుగాని, లేక అన్ని టెండర్లనుగాని యే ఒక్క టెండరునైనను నిరాకరించుటకుగాని అధికారములు రిజర్వు చేసికొనియున్నారు.

జనరల్ మేనేజరు,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.
కొత్తగూడెం కాలరీస్ పి.ఓ., (ఆంధ్రప్రదేశ్)

పత్తికొండ పంచాయితీ

ప్రకటన

ఈ క్రింద కనబరచిన ఉద్యోగములకు G. O. 3750 L. & M. Dated 21-9-1932 (as amended) లో సమోదుపరచిన అర్హతలుగల అభ్యర్థులనుండి ఈ క్రింద పంతకం చేసినవారిచేత 16-10-61 తేదీ మధ్య 2 గం. ల వరకు దరఖాస్తులు తీసికొనబడును.

1. ఎలక్ట్రిషియన్ స్కేలు గ్రేడు II 50-2-64-85
2. పైపులైన్ ఫిట్టర్ 30-1-45
3. టర్నర్ కాకు 30-1-45

Note: ఇతర అలవెన్సులుతూడి యివ్వబడును.

డి. గోవిందయ్య,
కార్యనిర్వాహక అధికారి.

కాంగ్రెస్, డి.యం.కె. సంఘర్షణ

8 మందికి గాయాలు

మధుర, సెప్టెంబరు 26: కాంగ్రెసుకు, ద్రవిడమున్నేత్ర కజగమునకు చెందిన రెండువర్గాలకు జరిగిన కొట్లాటలో 8 మంది గాయపడ్డారు. నేడు ఇక్కడ పల్లివాసల్ వీధిలో జాతీయ పతాకమును ఎగురవేసే విషయంలో సంఘర్షణ జరిగినట్లు, కాంగ్రెసుపార్టీకి చెందిన వారు గాయపడినట్లు తెలుస్తున్నది. పోలీసులు ద్రవిడ మున్నేత్ర కజగమునకు చెందిన నలుగురిని అరెస్టు చేసి వారిమీద దొమ్మీనేరము ఆరోపించారు. ఇంకా ఈ సంఘటనగూర్చి దర్యాప్తు సాగుతోంది.

ప్రకటన

నిడదవోలు (పశ్చిమ గోదావరిజిల్లా)లో ఆంధ్ర దినపత్రిక, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ కోదాటి రామగిరిరావు, & సీనుకు తిమంగన్నగార్లను 12-9-61 నుండి న్యూస్ వెండర్లుగా నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ఉచితము
'కాశ్మీరువస్త్రాల సౌందర్యము' 6 గజములచేత చీర.చాలత్గ్గించబడిన ధరకు పొందండి.ఒక చీర రూ. 8. (పూర్వపు ధర రూ 12)రెండు చీరలురూ.15. మూడుచీరలు రూ 21 (పోస్టేజితోచేరి)3 చీరలుకొనువారికి కొత్త సంవత్సరపుడైరీ చిట్టు జాకెట్‌గుడ్డ ఉచితం

SATISH & CO (A.P.M)
Jama Masjid, Delhi-6.

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, నాయుడుపేట పంచాయతీయొక్క రోడ్డు, డ్రెయిను, లెట్రిను కట్టుట మొదలగు పనులు సుమారు రు.11,300/-లు విలువగలవి చేయుటకు తి 30-9-61 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు యీ దిగువ పంతకము చేసిన వారిచేగానీ లేక వారి అనుమతి పొందినవారిచేగాని సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. డిపాజిట్టు ఎస్టిమేటు మొత్తములో రు. 100/-లకు రు. 5/-చొప్పున చెల్లించవలెను. టెండరు మరుతులు, తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు ఉచితముగా పొందవచ్చును.

(సం) ఎం. వి. రాఘవయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు, నాయుడుపేట.

ది కే. సి. పి. లిమిటెడ్,

38, మౌంట్ రోడ్, మద్రాసు-6

కృష్ణాజిల్లా, కుందేరుగ్రామనివాసులు శ్రీ ఇ. బి. వి. రాఘవయ్య బి. ఏ. వారి పేర, బాటా 1-టికి రు 10 విలువగలిగి ఇ. 545674 నుండి ఇ. 545748 (రెండు నెంబర్లు చేరి) వరకు స్పష్టమైన నెంబర్లుగల 75 ఈక్విటీవాటాలకు ఇవ్వబడిన నెం. 369 అలాట్ మెంటు లెటర్ పోయినట్లు నోటీసు వచ్చినదిగాన, యీ విషయంలో యీ నోటీసు ప్రకటించిన ఒక నెలలోగా ఎట్టి ఆక్షేపణలుగాని కంపెనీలో దాఖలు కానంతట పై వాటాలకు భర్తీగా వాటా 1-టకి రు 10/- విలువగల 75 యీక్విటీ వాటాలకు ఒక కొత్తసర్టిఫికేటు జారీచేయబడునని యీ ప్రకటనద్వారా తెలియపర్చడమైనది.

ఫార్ ది కే. సి. పి. లిమిటెడ్,
ఫార్ వి. రామకృష్ణ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
వి. ఎం. రావు,
మద్రాసు, 21-9-61 } మేనేజింగ్ డైరెక్టర్, మేనేజింగ్ ఏజెంట్లు.

ది కే. సి. పి. లిమిటెడ్,

38, మౌంట్ రోడ్, మద్రాసు-6

కృష్ణాజిల్లా, పెదగొన్నూరు పోస్టు కావూరుపాలెం శ్రీ కాయన్న కనూరుపాలెం శ్రీ॥ శ్రీ॥ నరిసెన శేషయ్యగారి పేర వాటా 1 టికి 100 విలువగల 6 సాధారణవాటాలు. నెం. 7354 నుండి 7359 వరకు, వాటా 1 టికి రు 10 విలువగలిగి 15 డెఫర్డువాటాలు నెం. 24560 నుండి 24574 వరకును, వాటా 1 టికి రు 100 విలువగల 2 ఫుల్ పిఫరెన్సు వాటాలు నెం. 1500 మరియు 1501 స్పష్టమైన నెంబర్లకున్న, జారీచేయబడిన షేర్ సర్టిఫికేట్లు పోయినట్లు నోటీసు వచ్చినదిగాన, యీ విషయములో యీ నోటీసు ప్రకటించిన ఒక నెలలోగా యెవరిచేతగాని, యెట్టి ఆక్షేపణలుగాని కంపెనీలో దాఖలు కానంతట, తనిపోయినవారి వాగ్దానాలకు పై సర్టిఫికేట్లకు బదులుగా కొత్త సర్టిఫికేట్లు జారీచేయబడునని యింగువెంట నోటీసు యివ్వడమైనది.

ఫార్ ది కే. సి. పి. లిమిటెడ్,
ఫార్ వి. రామకృష్ణ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
వి. ఎం. రావు,
మద్రాసు, 21-9-61 } మేనేజింగ్ డైరెక్టర్, మేనేజింగ్ ఏజెంట్లు.

క్రీడారంగం

కర్నాటకపై మద్రాసు జట్టు విజయం

అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ పోటీలు

అణ్ణామలైనగర్, సెప్టెంబరు 26:

ఇక్కడ జరుగుచున్న దక్షిణప్రాంత అంతర్విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పోటీలలో నేడు కర్నాటకపై మద్రాసు, ఉస్మానియాపై కేరళ గెలుపొంది, సెమిఫైనల్సుకు చేరుకున్నాయి.

మద్రాసు - కర్నాటకజట్ల మధ్య జరిగిన ఆటలో ఇంటర్వెల్ వరకూ మద్రాసు ఆటగాళ్ళధాటికి కర్నాటక్ ఎలాగో తట్టుకొని నిలబడగలిగింది. కాని విరామంయింకా రానిముపాలుండగా మద్రాసు లెఫ్టు-ఇన్‌హీరుద్దు రాయరాజ్ గోలుచేశారు. మళ్ళీ ఎవ్వరూ గోలుచేయలేదు.

కేరళ - ఉస్మానియా జట్ల మధ్య జరిగిన పోటీ చాలా కట్టుదిట్టంగా సాగింది. నిరామానికి కేరళ రెండుగోల్సు కొట్టింది. అటరువాతి ఉస్మానియా జట్టు ఎంతకీ ఫెన్సుతో ఆడినా కేరళ జట్టుమరొక గోలుకూడాసుపాయాసంగా చేసింది. అయితే ఈ పోటీ మద్రాసు పోటీకన్నా రక్తిగాసాగిందని చెప్పాలి.

మోహన్ బగన్-తూర్పు బెంగాల్ జట్లుమధ్య డ్రా

ఫైనల్సుపోటీలో ఎవరూ గోలుచేయనిస్థితి

కలకత్తా, సెప్టెంబరు 26: ఐ. ఎఫ్. ఎ. షీల్డు ఫుట్ బాల్ పోటీ మోహన్ బగన్ - తూర్పుబెంగాల్ జట్లమధ్య జరిగిన ఫైనల్సు ఆట ఎవరూ గోలు చేయనందువల్ల డ్రా అయింది.

ప్రేక్షకులు ఆశాభంగంతో తిరిగి వెళ్ళిపోయారు. నేడు ఆదివారం కాలం యివ్వనందువల్ల తిరిగి రేపు ఆడతారు.

బొంబాయి జట్టు సెమి-ఫైనల్సుకు రాక

అంతర్విశ్వ విద్యాలయ బాడ్మింటన్ పోటీలు

హైదరాబాదు, సెప్టెంబరు 26: ఇక్కడ జరుగుతున్న అంతర్విశ్వ విద్యాలయ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేటి సాయంత్రం బొంబాయిజట్టు మరాట్వాడా జట్టును ఓడించి సెమిఫైనల్సుకు ప్రవేశించింది. మూడు మ్యాచీలను బొంబాయి జట్టే గెలుపొందింది.

నిన్న పూనా మైసూరును, ఉస్మానియా ఉత్కళను, బరోడా కర్నాటక్ ఓడించి క్వార్టర్ ఫైనల్సుకువచ్చాయి. ఈ పోటీలు ఎగ్జిబిషన్ క్లబ్‌లో జరుగుతున్నాయి.

బెంగాల్ అసెంబ్లీకి బి. సి. రాయ్ పోటీ

కలకత్తా, సెప్టెంబర్ 25: ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ఈసారి ఎన్నికలలో శాసనసభకు రెండు నియోజకస్థానాలనుంచి పోటీ చేయబోతున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం రాత్రి సమావేశమై శాసనసభకూ, పార్లమెంటుకూ అభ్యర్థులను చాలా వరకూ నిర్ణయించింది. ఒక్క శ్రీ రాయ్‌కి మాత్రమే రెండు స్థానాలలో నిలబడటానికి అనుమతి ఇచ్చింది. శ్రీ రాయ్ ఇదివరకు కొ బజార్ (కలకత్తా) నియోజకస్థానం నుంచి ఎన్నికైనారు. ఈసారి ఆయన చౌరంఘీ (కలకత్తా), సాల్ట్‌లేక్ (బరూపూర్ జిల్లా) నియోజకస్థానాలలో నిలబడుతున్నారు. క్రిందటిసారి చౌరంఘీనుంచి ఎన్నికయిన శ్రీ బిజయ్‌సింగ్ నహార్ ఈ సారి కొ బజార్ స్థానానికి నిలబడుతున్నారు.

ఇప్పటివరకూ, నిర్ణయింపబడిన 164 నుంచి అభ్యర్థులలో 88 మంది మాత్రం కొత్తవారు. 22 గురు ముస్లిములు. ఇద్దరు స్త్రీలు.

క్రిందటి ఎన్నికల్లో కాంగ్రెస్ అపజయం పొందిన నియోజక స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం ఇదివరకే జరిగింది.

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వజ్రోత్సవాలు

హైదరాబాద్, సెప్టెంబరు 26: శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వజ్రోత్సవ నిమిత్తము ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన ఆహ్వానసంఘము ఏర్పాటు అయింది. విశేష సంచిక ప్రకటన సంఘమును కూడా ఏర్పాటు చేశారు.

ఈపంచాయతీ వ్యవస్థ వద్దు

శ్రీ తెన్నేటి వాదన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 25: నేటి పంచాయతీ రాజ్యంలో పంచాయతీ సమితి ఏజన్సీలోని ముఖ్యాధికారుగాను, జిల్లాపరిషత్తు రద్దయిపోయిన జమీందారుగాను వ్యవహరించి పంచాయతీపాలనను కలుషితం చేస్తున్నాయనీ, వీటిని రద్దుచేసి సాముదాయక పథకాల పరిశీలనకు పంచాయతీ అధ్యక్షులతో జిల్లాపరిషత్తును ఏర్పాటుచేయాలనీ ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం తెలిపారు. జిల్లాపరిషత్తుకు పంచాయతీలపై ఎగ్జిక్యూటివ్ అధికారం ఉండకూడదనికూడా అన్నారు.

గాంధీజీకోరిన నిష్కళంకమైన పంచాయతీరాజ్యం కోసమే తమపార్టీ కృషి చేస్తుందనీ, నేటిపంచాయతీ రాజ్యంలో పార్టీపాలన మినహా ఏమీలేదనీ ఆయన అన్నారు.

పంచాయతీరాజ్యంపై ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ విశ్వనాథం తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. "పంచాయతీ సమితులవల్లకలిగే ప్రయోజనం ఏమీలేదు. వీటికి ఆదాయం ప్రభుత్వం యిచ్చే విరాళాలు, ఋణాలుమాత్రమే. వీటిపంపకంలో నేడు ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. అందుచేత వీటిని రద్దుచేసి గ్రామపాలనను పంచాయతీలకే అప్పగించాలి. గ్రాంట్లు, అప్పులు ప్రభుత్వమే నేరుగా పంచాయతీలకు యివ్వాలి. ముగ్యలో పంపకానికి పరిషత్తులు, సమితులు ఎందుకు? జిల్లాపరిషత్తులుకూడా అంత మాత్రంగానే పని చేస్తున్నాయి. వీటి వల్ల పార్టీ పరిపాలన మాత్రమే సాగుతోందితప్ప పంచాయతీ రాజ్యం ఏర్పడడంలేదు. జిల్లాకలెక్టరును పరిషత్తుకు అనుబంధంగా చేయడంతో ఆయన ఇమడలేకపోయినా రాజకీయ పార్టీ నాయకులతో ప్రకారం వ్యవహరించవలసి వస్తోంది. పార్టీకోసం నోరువులను పొరంబోకులుగా మార్చిన సంఘటనలు చాలు తెలుసు. పంచాయతీలకు, ప్రభుత్వానికి మధ్య యీ సమితులు, పరిషత్తులు అనవసరం.

"ఇప్పటికే అనేకమంది అధికారులు ఉన్నారు. జిల్లాలోని పంచాయతీ అధ్యక్షులనందరినీ చేర్చి పరిషత్తుగా ఏర్పాటుచేయాలి. వీరు ఉమ్మడి పనులనుచర్చించి, ప్రభుత్వఉద్యోగులద్వారా అమలుచేస్తారు. అయితే యీ పరిషత్తుకు ఎగ్జిక్యూటివ్ అధికారం, డబ్బు పంపిణీ అధికారం ఉండకూడదు. జిల్లాకలెక్టరును రాజకీయపార్టీకి సాధ్యమైనంతదూరంగా ఉంచాలి.

"నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కనుకనే నీ విషయాలు చెప్పడంలేదు. నేటి పంచాయతీ రాజ్యచట్టాన్ని బట్టి ఏపార్టీ అధికారంలోనికి వచ్చినా పార్టీ పాలనే సాగుతుంది. రాజకీయాలతో పంచాయతీ రాజ్యాన్ని మిళితంచేయకుండా ఉంచాలంటే, సమితులను, పరిషత్తులను రద్దు చేయాలి. దీనివల్ల లంచగొండితనం తగ్గుతుంది కూడ."

ఒరిస్సా వరదలలో 19 మంది మృతి

ఆహారపు పొట్లాలుపడి 8 మంది చనిపోయిన వైనం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

భువనేశ్వర్, సెప్టెంబరు 25: ఈ నెల ప్రారంభంలో రాష్ట్రంలో వచ్చిన వరదలమూలంగా 19 మంది చనిపోయారని, వారిలో 8 మంది ఆహారపు పొట్లాలు విమానాలనుంచి మీదపడిన ఫలితంగా మృతిచెందారని నేడు శాసనసభలో విడుదలచేసిన ఒక నివేదికలో వెల్లడించారు.

పూరీ, బాలసోర్: ఢెంకనాల్ జిల్లాలోని 643 గ్రామాలలో నివసించే 14 లక్షలమంది ప్రజలు ఈ వరదలవల్ల దెబ్బతిన్నారని, 6 లక్షల 86 వేల ఎకరాల పంట నాశనమయిందని, 40 వేల ఇళ్ళు మునిపోయాయని అందులో వివరించారు.

విద్యార్థుల అక్రమ ప్రవర్తనకు తలిదండ్రులు ప్రభుత్వం బాధ్యులు

విద్య పరమావధిని అంతా విస్మరిస్తున్నారని గోవిందరాజులు విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 25: విద్య పరమావధిని విద్యార్థుల తలిదండ్రులు, ప్రభుత్వం విస్మరిస్తున్నారనీ, ఇందువల్లనే విద్యాసంస్థలు విద్యా లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాయనీ నిన్న సాయంకాలం ఇక్కడ కాసనమండలి సభ్యుడు శ్రీ సింపటి పురుషోత్తం మట్టిపూర్తి ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్. గోవిందరాజులునాయుడు అన్నారు.

తమ జీవితంలో బాధ్యతలను గుర్తించడానికీ, సంఘంలో పట్టిపర్తనను అలవరచుకొనడానికీ విద్యార్థులకు విద్య సహాయకారి కావలసి ఉన్నదనీ, ఈ విధంగా విద్యార్థులను తీర్చి దిద్దడంలో విద్యాసంస్థలకు తలిదండ్రులు, ప్రభుత్వము సహకారం ఇవ్వవలసి ఉన్నదనీ అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ప్రస్తావించి, ఇందుకు విద్యార్థుల తలిదండ్రులు, ప్రభుత్వము బాధ్యతవహించవలసి ఉన్నదన్నారు. అర్హతి లేకపోయినా తమ బిడ్డలు పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ప్రయత్నిస్తూ ప్రయోజనాయతమైన విద్యావ్యాప్తికి తలిదండ్రులు విఘాతం కలిగిస్తున్నారన్నారు. విద్యాసంస్థల వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యంకూడ అధికంగా ఉండడంతో, అవి సరిగా పని చేయలేకపోతున్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అటెండర్లు, గుమస్తాల ఉద్యోగాలకు పనిచేస్తున్నవారిని తీయరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రు 12 కోట్లు వ్యయం చేస్తోందనీ, ఫలితాలను పరిశీలిస్తే యిదంతా వృథా అనీ అన్నారు.

ఉద్దేశించిన ప్రయోజనాన్ని పొందేర్పు లేకపోతే, విద్యాసంస్థలను రద్దు చేయడమే శ్రేయస్కరమని ఆయన చెప్పారు.

శ్రీ సింపటి పురుషోత్తం గుణాలను ప్రశంసిస్తూ ఆయన యింకా ఎంతో కాలం ప్రజాసేవ చేయగలరని ఆశిస్తున్నామన్నారు.

జిల్లా కలెక్టరు డాక్టర్ రాం. కె. చేపా సభను ప్రారంభించారు. విద్యార్థులకు బహుమతులు నిచ్చేందుకుసమావేశ సంఘం యిచ్చిన రు 500 విరాళాన్ని జిల్లా పరిషత్తు తరఫున కలెక్టరు స్వీకరించారు.

మట్టిపూర్తి ఉత్సవ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు స్వాగతం చెప్పారు.

శ్రీ పురుషోత్తంను ఆస్థానకవి శ్రీ కాకీకృష్ణాచార్య ఆశీర్వదించారు. అనంతరం హిందూ కళాశాల మాజీప్రిన్సిపాల్ శ్రీ బుద్ధిరాజు రామచంద్రరావు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. రామారావు, కాసనమండలి సభ్యుడు శ్రీ పత్తా రాజారావు ప్రభృతులు మాట్లాడారు.

రాష్ట్రీయోపాధ్యాయ పండితి పరిషత్తు, పూర్వవిద్యార్థి బృందం మొదలైన పలుసంస్థలు, సంఘాలు సన్మాన పత్రాలను సమర్పించాయి.

ఉత్సవ సంఘం తరఫున శ్రీ పురుషోత్తంగారికి శ్రీ వెంకటేశ్వరుని రజతప్రతిమను, మూడవ పత్రాలను శ్రీ గోవిందరాజులు నాయుడు బహూకరించారు.

"నిరాడంబరంగా దేశసేవ చేస్తున్నవారినికూడా కొంతమంది ప్రజాసేకం గుర్తిస్తున్నందుకు సంతోషంగా ఉంది" అని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సందేశం పంపారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, సహకారశాఖమంత్రి శ్రీ చంద్రమౌళి, సభాపతి శ్రీ కాళేశ్వరరావు ప్రభృతుల సందేశాలు పంపారు.

కర్నూలు జిల్లాలో పోలియో వ్యాధి

అవసరమైన చర్యలకు జిల్లాకలెక్టరు హామీ

కర్నూలు, సెప్టెంబరు 22: కర్నూలు జిల్లాలో పోలియోవ్యాధి నిర్మూలనానికి తాను వెంటనే తగుచర్యలు తీసుకోగలనని, ప్రభుత్వానికి కూడా తక్షణం వర్తమానం పంపగలనని జిల్లాకలక్టరు శ్రీ జి. నారాయణరెడ్డి జిల్లాపరిషత్తు నాలుగవ స్థాయి సంఘ సమావేశంలో వాగ్దానం చేశారు.

పోలియో వ్యాధివల్ల కంభం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ తాలూకాలనుంచి నందలాది వ్యాధి పీడితులు ఇక్కడికి వస్తున్నారు. కాని ఇక్కడ తగినన్ని మందులు లేవని తెలుస్తున్నది.

నందికొట్కూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఐ. తిమ్మారెడ్డి, తన ప్రాంతంలోని ఒక గ్రామంలో పోలియో వ్యాధి పిల్లలను వెంటతీసుకొనికర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రాగా, అక్కడున్న వైద్యులు మందుబిళ్లలను ముందు ఉద్యోగుల పిల్లలకు ఇచ్చిన తర్వాత మిగిలినవి ఇస్తామని చెప్పినట్లుగా జిల్లాకలక్టరుకు ఫిర్యాదు చేశారు. అసుపత్రిలో పేదలను సరిగా చూడడంలేదని కూడా అన్నారు. దీనిమీద జిల్లాకలక్టరు ప్రసంగిస్తూ ఆరోగ్యశాఖ వారు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

కుజవారం, సెప్టెంబరు 29

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 శంకరపల్లకిసేవా ప్రబంధ కీర్తనలు 6-55 కార్యక్రమ వివరణ 7-15 కె. ఆనంతరామారావు: వయోలిన్ 7-40 గాంధీకథ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ దుర్గ.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ రిలే) 1-00 శ్రీ పంపార్ (హిందీ) 1-30 ఆర్. జి. హోరావర్: దిల్‌లుబా 2-00 బి పలె 2-10 ఉ. వా. 2-20 బి పలె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ఉర్దూలో మాగజైన్ కార్యక్రమం 7-15 గాంధీకథ (హిందీ) 7-30 కర్ణాటక సంగీతకచేరీ 9-15 ఉ. వా. 9-30 నాటిక (విజయవాడ రిలే) 9-45 సుగమ సంగీత: సుశీలా జ్యోతిపారి 10-00 శుద్ధ సంగీత్ 10-10 ఆర్. జి. హోరావర్: దిల్‌లుబా 10-30 వాతావరణ సూచన.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ పలె.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ పలె 12-10 ఆర్. స్వామినాథన్ 12-30 ఎ పలె 1 00 ఆర్. స్వామినాథన్ 1-30 ఎ పలె 2.00 కె. అనంతరామారావు: వయోలిన్.

(60.12 మీటర్లు)

సా॥ 6.00 ఎ పలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 ఎ పలె 9-15 అన్నదాచార్య సంకీర్తనలు 9-30 ఎ పలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని (హైదరాబాద్ రిలే) 6-55 ప్రస

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

ఉదారంగా విరాళాలు ఇచ్చి నిధి సేకరణను జయప్రదం చేయండి

శ్రీశైలం జగద్విఖ్యాతమైన దివ్యక్షేత్రం ఈ పుణ్యక్షేత్రం భక్తకోటికి ఇంకా బాగా అందుబాటులోకి రావాలన్నా, భక్తులు తదితరులు ఏటికి ఏడాదీ దీన్ని సందర్శించేభాగ్యం కావాలన్నా ఈ మహాక్షేత్రంలో అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పడవలసిన అవసర ఎంతైనా వున్నది. కనీసం 12 లక్షల రూపాయలైనా వుంటేనే గాని ఈ పని నేరవేరదని భావించి ప్రభుత్వం ప్రత్యేక నంతు నియామకం ద్వారా శ్రీశైల మల్లికార్జున స్వామి పునరుద్ధరణ కార్యక్రమానికి ఉద్యమించింది. పరమపవిత్రమైన ఈ మహాక్షేత్ర జీర్ణోద్ధరణకై జరుగుతున్ననిధి సేకరణ కృషిని వితరణ శీలురైన దిన్నలు, పెద్దలు, భక్తులు, సంస్థలు, యథాశక్తి విరాళాలు ఇచ్చి, జయప్రదం చేయవలసిందని 'ఆంధ్రపత్రిక' విజ్ఞప్తి చేస్తున్నది.

నేటి విరాళాలు

మద్రాసు, సెప్టెంబరు27: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

కార్డ్గేరి తిమ్మారెడ్డి, ఆదోని 51-00
పాచిపెంట జిల్లాపరిషత్ మిడిల్ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి 16-84
డి. కె. ఎస్. ప్రకాశరావు, రాజమండ్రి 15-00
డి. శ్రీధర, కోటగళ్ళి, ఎద్దుము మల్లేకు, రాజాం, నెయ్యా బాపయ్య, పయస్రు (తిలా రు 10)
శ్రీమతి జి. హేమలత, న్యూఢిల్లీ; డి. వెంకటేశ్వరరావు, బొంబాయి; సుడ్ల కృష్ణమూర్తి, సుమపూరు; చింతల రంగనాథం చెట్టి, నెల్లూరు తిలా రు 5
శ్రీమతి అనసూయమ్మ, ఎలికపాడు రు 3
డి. ఉరు.5పా అండ్ ఛుండ్స్, కోటపాడు; జి. పాంబశివయ్య, అనంతపురం; ఎం. ఎస్. కరిబీరప్ప, రైచూరు; జి. సుబ్బారావు, బళ్లారి; బూర్ల పేర భిద్రం అండ్ కంపెనీ, ఖమ్మంమెట్టు; దండమూడి పట్టాభిరామయ్య, పెనుముట్ల; యాదితి అప్పారావు, పత్యి పతి కలిసి, అనపర్తి. (తిలా రు 2)
ఇనమూరిసూరయ్య కొత్త పల్లి 1-50
శ్రీ మారుతి అండ్ కంపెనీ గుంటూరు 1-11; జి. లక్ష్మణరావు దిమిలి 1; కొమారుడు రాజశేఖరరావు భీమవరం 1; మార్గాన నాగేశ్వరరావు బాపట్ల రు 1; జి. చంద్రశేఖర పెనుముట్ల 1; ఎం. మల్లిఖార్జునశర్మ కర్నూలు 1; ఒక భక్తుడు 0-85; పాచిగొల్ల సత్యారావు ఎజేతం 1; దర్శీరు కృష్ణారావు పొలూరు 2; ఎస్. గోపాలరావు పిరిడి 1.
శ్రీ పోతిరెడ్డి వెంకట కృష్ణయ్య ద్వారా వసూలైన విరాళాలు:
పోతిరెడ్డిపల్లి వెంకట కృష్ణయ్య గుంటూరు 101-00 (లాగడపాడు) మిరేని వెంకటేశ్వరరావు రు 5; రాయల వెంకటేశ్వర్లు రు 2; కొడూరిబుల్లెమ్మ రు 1; ఆకుల వెంకటేశ్వర్లు రు 1; దేవతి పత్యి నారాయణ పతి పల్లి రు 10; కొండా రాజ్యలక్ష్మి లాగడపాడు రు 5; వాయకరణం వెంకటకృష్ణమూర్తి బెజవాడ రు 1; (బెల్లంకొండ) లంకా లక్ష్మయ్య రు 1; పలుపులఆంజనేయులు రు 1; అరవపల్లి కామయ్య రు 1, తుమ్మల చెరువు హనుమంతరావు రు 1, ఉలుపుల హనుమయ్య బెజవాడ రు 1, పారేపల్లి వెంకటేశ్వర్లు బెల్లంకొండ రు 5, దుర్వాకుల పోలాబత్తెమ్మ లాగడపాడు రు 2, మైలవరపు రామ నరసమ్మ, లాగలపాడు రు 2, శ్రీరాములు వెంకట నారాయణ చదుడు పాపాయిపాలెం అగ్రహారం రు 1, తూనుగుంటల రంగనాయకులు బెల్లంకొండ రు 5, గొరిపెద్ద త్రిపురాంతకం నేత్రకల్లు రు 5, (గుంటూరు) మూరేమండ వరదాచారి రు 1, ప్రతి సూర్య నారాయణ రు 1, చదలవాడ సుబ్బయ్య రు 1, వాయకరణం కనకయ్యశాస్త్రి తాళూరు రు 1, కలుపకొలను గురువాధాశాస్త్రి తొండాపి రు 1, గబ్బిట సుబ్రహ్మణ్యం గుంటూరు 1, గండ్లకోట కోటయ్య గుంటూరు రు 1, చెన్నా ప్రగడ పున్నమ్మ పెదరవూరు రు 5, నల్లగొండ సీతారామమ్మ, నందివెలుగు రు 5, వేంగీపురపు రామనాథం వేంగీపురం రు 1, చింతలపాటి పూర్ణానందం రు 5, నందుల సీతారామయ్య పెన్నెల్లి రు 2, దేవులపల్లి వెంకట కామేశ్వర శాస్త్రి పాదమరవి పర్రు రు 10, పెండ్రాల మస్తాన్ రావు బెల్లంకొండ రు 5, బి. సీతారామరావు (న్యూ మైనూర్ కేఫ్ ప్రొప్రైటర్) హైదరాబాద్ రు 10.

నేడు మనియార్డర్ల ద్వారా అందినమొత్తం 346-79
(వివరాలు రేపు ప్రకటింపబడును.)
నేటి మొత్తం 710-09
పాత మొత్తం 50,963-64
వెరశి 51,673-73

నిన్నటి విరాళాల వివరాలు

నిన్న 26వ తేదీ మనియార్డర్ల ద్వారా అందిన రు. 82-00 కు వివరాలు.

కూచిభొట్ల వెంకటరామమ్మ గొరిశెంకరపురం గుడివాడ	10-00
కూచిభొట్ల రాధాకృష్ణశాస్త్రి గొరిశెంకరపురం	10-00
కూచిభొట్ల సుసుడావతి గొరిశెంకరపురం గుడివాడ	10-00
పత్సినవయ్య వైశ్యసంఘం అధ్యక్షుడు	14-00

స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు ఉద్యోగులు తాడేపల్లిగూడెం 8; కె. ఆదివారాయణ మచిలరం 5; శ్రీమతి గొల్లపల్లి రాజేశ్వరమ్మ ఆదోని 5; డా॥ కె. ఉదయ భాస్కరరావు బృందావన్ 5; జి. పార్వతిమ్మ, చాకలి హనుమంతప్ప కలిసి ఉప్పరహాల 2; తింగుడు కనకయ్య కోటబొమ్మాళి 2; ఎం. రామమూర్తి నెల్లూరు 2; వి. వి. కృష్ణారెడ్డి నెల్లూరు 2; బి. పి. రంగన్న మైగుహూరు రు 2; ఎం. ముస్కీన్ సాహెబ్ దారూరు వెంకటప్ప, బిల్లె లక్ష్మన్న, మాదిపల్లి లక్ష్మీనారాయణప్ప, పెద్దపల్లి (ధర్మవరం); పి. వెంకటరమణ దేవరాపురం తిలా రు. 1-00

మీ అవసరములకు కావలసిన పైపులు మరియు ఫిట్టింగులకు వెంటనే మాతో సంప్రదించండి

ది మద్రాసు సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్
(దక్షిణ ఇండియాలో ఎస్ & ఎల్ పైపులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు)
నెం. 6, ఆర్మీనియన్ వీధి.
పోస్టు బాక్సు నెంబరు : 1748 మద్రాసు-1.
తంతి : 'GALVANIZE' ఫోన్ : 23901 (3 లైనులు)
బ్రాంచీలు :
* దండూ బిల్డింగ్సు, నెం. 1, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (దక్కన్).
* నెం. 4/6, బజార్ రోడ్డు, మట్టన్ చెరీ, కొచ్చిన్.
* టి. ఎస్. నెం. 10-764, బందర్ రోడ్, మంగుళూరు.
* 'గోగినేని బిల్డింగ్స్', రంగయ్య అప్పారావు వీధి, విజయవాడ - 1.
* 4/2, చర్చ్ కోర్టు రోడ్, కోయంబత్తూరు-1.
* సూకతి బిల్డింగ్సు, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెజవాడ - 2.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు, యీ క్రింది సంతకముదారునిచే, పి.డబ్ల్యు.డి. లో రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండియు, పేరుగల ఫరములనుండియు, సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

పనిపేరు	కుదూరు ఖరీదు	ఎర్నెస్టు సొమ్ము (పని విలువలో కుదూరు 1%)	టెండరు ఫారము వల	పని పూర్తికావలసిన కాలం
	రు.	రు.	రు.	
కొత్తగూడెం కాలరీస్, భద్రంపూర్ డివిజన్‌లోని పి.ఎస్. ప్లాంట్ నెం. 5 ఇన్‌క్లయిన్‌వద్దఅదనంగా కోలీ బంకర్లు కట్టుట	3,20,600/-	3,206/-	5/-	టెండరు అంగీకరించిన నాటినుండి 18 నెలలు

1. టెండర్లను 1961 అక్టోబరు 23వ తేదీన మ॥ 3 గంటలవరకు అందుకోబడును
2. టెండర్లను 1961 అక్టోబరు 27 వ తేదీ మ॥ 4 గంటలకు తెరవబడును.
3. షెడ్యూల్ ఆఫ్ క్వాంటిటీస్ మరియు స్పెసిఫికేషనులుగల టెండరు ఫారములు కావలసినవారు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మెహర్ మంజిల్ ఖైరతాబాద్ (పి.ఓ.) హైదరాబాద్-4, (ఎ.పి); మరియు పేనూపూరి, కొత్తగూడెం కాలరీస్ (పి.ఓ.), వారి ఆఫీసులందును, ఏజెంటు, తాండూరు డివిజన్, చెల్లంపల్లి పోస్టువారి పద్మనుండియు, పనిదినములలో, ఆఫీసు వేళలలో మ॥ 2 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు, పై తెలిపిన టెండరు బిలువ చెల్లించి, 1961 అక్టోబరు 20వ తేదీవరకు పొందవచ్చును.
4. ఎర్నెస్టు సొమ్ముకు పే మాస్టర్, కొత్తగూడెం కాలరీస్ పి.ఓ., లేక, ఏజెంటు, తాండూరు డివిజన్, చెల్లంపల్లి పోస్టువారి పద్మ రొఖముగాగాని, గవర్నమెంటు సెక్యూరిటీలుగాగాని, చెల్లించి పొందిన రశీదును టెండరుకు జతపర్చి పంపవలెను. అట్లు పంపనంతట, టెండర్లు చెల్లకపోవు.
5. విజయము పొందిన టెండరుగు, పని విలువపై కుదూరు 1% అదన ఎర్నెస్టు సొమ్ముగా, అగ్రిమెంటు సంతకం చేసేప్పుడు చెల్లించవలెను.
6. పై పని ఎం. డి. ఎస్. ఎస్. ప్రకారము జరుపవలెను.
7. ఈ క్రింది సంతకముదారు యే కారణములు తెలుపకే యే టెండరునైనను పూర్తిగా లేక కొంత అంగీకరించుటకుగాని, లేక అన్ని టెండర్లనుగాని యే ఒక్క టెండరునైనను నిరాకరించుటకుగాని అధికారములు రిజర్వు చేసికొనియున్నారు. జనరల్ మేనేజరు,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.
కొత్తగూడెం కాలరీస్ పి.ఓ., (ఆంధ్రప్రదేశ్)

ఉన్నతాధికార సంఘం విషయమై అకాలీల మొండిపట్టుదల

రాజాజీ, రాజేంద్రప్రసాద్‌లు, లేదా తమకు నచ్చినముగ్గురు సభ్యులుగా ఉండాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:

పంజాబీసుబా సమస్యపై అకాలీదళ్ కార్యవర్గం అవలంబించిన తాజావైఖరి ప్రభుత్వవర్గాలకు ఆశ్చర్య, ఆశాభంగాలను కల్గించింది. ఢిల్లీ సంప్రతింపులో సర్దార్ గుర్నామ్‌సింగ్ (అకాలీల ప్రతినిధి) అవలంబించిన వైఖరికి అకాలీదళ్ కార్యవర్గం తాజావైఖరి పూర్తి తల్లక్రిందులుగా వుందని ఇక్కడి వర్గాలవారు అభివర్ణించారు.

పంజాబీ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చెసిన ప్రతిపాదనలను అకాలీదళ్ కార్యవర్గం నేడు తిరస్కరించింది తమ వాదాన్ని తీర్చుకై రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, మాజీ గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగార్ల ముందుంచవలసిందిగా మేము ప్రభుత్వాన్ని మరొకసారి కోరతున్నాము. పంజాబీసుబా సమస్యను స్వతంత్ర ఉన్నతాధికార సంఘం పరిశీలించవలెన్న అభిప్రాయాన్ని కూడా అంగీకరించజాలమని కేంద్ర ప్రభుత్వ వాయకులు స్పష్టపరిచారు. ప్రతిపాదించబడిన ఉన్నతాధికార సంఘం పరిశీలనాంశాలు, ఆ సంఘంలో ఎవరెవరు వుండాలి? అన్న విషయము వివాదాస్పదమైన దృష్ట్యా, డా॥ ప్రసాద్, శ్రీ సి. రాజగోపాలాచారిగార్లు, ఒక సంఘంగా ఏర్పడి పంజాబీసుబా సమస్యపై తీర్పు చెప్పనియ్యండని కూడా అకాలీదళ్ సంప్రతింపుల సందర్భంలో సూచించింది. అలా చేయకపోతే, డా॥ ప్రసాద్, శ్రీ సి. రాజగోపాలాచారిగార్లు "మాకు ఆమోదయోగ్యంగా వుంటే" ముగ్గురు వ్యక్తులతో ఉన్నతాధికార సంఘాన్ని నియమించవచ్చు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదు. అకాలీదళ్ చేసిన ఈ ప్రతిపాదన యిప్పటికీవుంది.

ప్రజలలో మాస్టర్ తారాసింగ్ ఉపవాసదీక్ష ప్రభావాన్ని తగ్గించే ఉద్దేశ్యముతో ప్రభుత్వం "జాగుచేసే ఎత్తుగడలను" అవలంబిస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ చావుబ్రతుకుల మధ్య వున్నప్పుడు, శారీరికంగా అశక్తుడుగా వున్నప్పుడు, ప్రస్తుతప్రభుత్వము సహేతుకమైన ఎలాటి నిర్ణయానికి రాదలచలేదని చరిత్రాత్మకం చేద్దాము.

అమృతసర్‌కు వెళ్లారు.

ప్రభుత్వంతో రేపు సంప్రతింపులు విఫలమయ్యాయని, సంప్రతింపుల ఫలితాన్ని అకాలీకార్యవర్గానికి నివేదించనని, ప్రభుత్వంతో యిక సంప్రతింపులు జరుపడంవల్ల ప్రయోజనముండదని కార్యవర్గం అభిప్రాయమని, అందువల్ల మన్మోహన్ తర్జీ ప్రయత్నాల విరమించవలసిందిగా పాటియాలా మహారాజాను టెలిఫోనుద్వారా కోరానని సర్దార్ గుర్నామ్‌సింగ్ నేడు అమృతసర్‌లో పత్రికా విలేకరులకు చెప్పారు.

పాటియాలామహారాజు, శ్రీహర్చిత్ సింగ్ మాలిక్‌గార్లు నిన్న ప్రధానిని కలుసుకొన్న తరువాత పంజాబీ సమస్య తిప్పనిసరిగా పరిష్కార మవుతుందని భావించారు. ఈ ఆశాభావంకలిగి ఒక రోజన్నా అయిందో లేదో అకాలీ కార్యవర్గం ప్రకటనతో వ్యతిరేక పరిస్థితి ఏర్పడింది

అకాలీ కార్యవర్గం ప్రకటన

అమృతసర్‌లో అకాలీ కార్యవర్గం నేటిసాయంత్రం విడుదలచేసిన ప్రకటన యిలా పేర్కొన్నది:

"మాస్టర్ తారాసింగ్ ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వానికుంటే—పంజాబీసుబా సమస్యను ప్రభుత్వం నేరుగా పెద్దవారు, ప్రముఖ రాజనీతిజ్ఞులయిన రాష్ట్రపతి డా॥ ప్రసాద్, శ్రీ సి. రాజగోపాలాచారిగార్ల ముందుంచవలసిందిగా మేము ప్రభుత్వాన్ని మరొకసారి కోరతున్నాము. పంజాబీసుబా సమస్యను స్వతంత్ర ఉన్నతాధికార సంఘం పరిశీలించవలెన్న అభిప్రాయాన్ని కూడా అంగీకరించజాలమని కేంద్ర ప్రభుత్వ వాయకులు స్పష్టపరిచారు. ప్రతిపాదించబడిన ఉన్నతాధికార సంఘం పరిశీలనాంశాలు, ఆ సంఘంలో ఎవరెవరు వుండాలి? అన్న విషయము వివాదాస్పదమైన దృష్ట్యా, డా॥ ప్రసాద్, శ్రీ సి. రాజగోపాలాచారిగార్లు, ఒక సంఘంగా ఏర్పడి పంజాబీసుబా సమస్యపై తీర్పు చెప్పనియ్యండని కూడా అకాలీదళ్ సంప్రతింపుల సందర్భంలో సూచించింది. అలా చేయకపోతే, డా॥ ప్రసాద్, శ్రీ సి. రాజగోపాలాచారిగార్లు "మాకు ఆమోదయోగ్యంగా వుంటే" ముగ్గురు వ్యక్తులతో ఉన్నతాధికార సంఘాన్ని నియమించవచ్చు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం అంతగా పట్టించుకోలేదు. అకాలీదళ్ చేసిన ఈ ప్రతిపాదన యిప్పటికీవుంది.

ప్రజలలో మాస్టర్ తారాసింగ్ ఉపవాసదీక్ష ప్రభావాన్ని తగ్గించే ఉద్దేశ్యముతో ప్రభుత్వం "జాగుచేసే ఎత్తుగడలను" అవలంబిస్తున్నది.

మాస్టర్ తారాసింగ్ చావుబ్రతుకుల మధ్య వున్నప్పుడు, శారీరికంగా అశక్తుడుగా వున్నప్పుడు, ప్రస్తుతప్రభుత్వము సహేతుకమైన ఎలాటి నిర్ణయానికి రాదలచలేదని చరిత్రాత్మకం చేద్దాము.

శ్రీశైల నిధికి నెల్లూరు జిల్లా ఆలయాల మిగులు నిధులు

బహిరంగసభలో రు 50,780 సమర్పణ

[స్వకీయ విలేఖరి]

నెల్లూరు, సెప్టెంబరు 26: నెల్లూరు కమ్మర్షియల్ టాక్స్ ఆఫీసరు శ్రీ ఎం. సి. ఎస్. రాయుడు అధ్యక్షతను సహకార కేంద్ర బ్యాంకి హాలులో జరిగిన సమావేశంలో ధర్మాదాయశాఖ అసిస్టెంటు కమిషనర్ (నెల్లూరు) శ్రీ డి. ఎన్. గోపాలరెడ్డి నెల్లూరు జిల్లాలోని దేవాలయాల మిగుల నిధులనుంచి సేకరించిన 50,780 రూపాయలను శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ పునరుద్ధరణకుగాను ధర్మదాయశాఖ డిప్యూటి కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్ప (కర్నూలు)కు సమర్పించారు.

ఇంతకుముందు జీర్ణోద్ధరణనిధి కార్యదర్శికి 14,770 రూపాయలను పంపించారు. నెల్లూరు జిల్లాలోని ఆలయాల మిగులు నిధులనుంచి మరి 28,000 రూపాయలు ఇవ్వడానికి ఈ సమావేశంలో ప్రకటన జరిగింది. జిల్లాలోని మతసంస్థలనుంచి మొత్తం 1,50,000 రూపాయలు శ్రీశైల జీర్ణోద్ధరణ నిధికి సమకూర్చాలని ఉద్దేశించారు.

ఈ సమావేశంలో పెక్కుమంది పాల్గొన్నారు. జిల్లా ప్రముఖులు పెక్కుమంది ఈ సభలో ప్రసంగిస్తూ శ్రీశైల ఆలయ పునరుద్ధరణ అవసరాన్ని వివరిస్తూ ఇందుకు ధర్మాదాయశాఖ అధికారులు అందులోను శ్రీ రామకృష్ణప్ప చేస్తున్న కృషిని, చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు.

జిల్లాలో భక్తులనుంచివిరివిగా విరాళాలసేకరణకు తగిన సహాయం చేయగలమని వెబుతూ శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయ ప్రసిద్ధినిగురించి, ఇంతవరకూ జరిగిన పునరుద్ధరణను గురించి చక్కని ప్రసంగం చేశారు. డిప్యూటీ కమిషనర్, అసిస్టెంటు కమిషనరు కూడా విరివిగా విరాళాలకు గాను విజ్ఞప్తిచేశారు.

పత్తి నూళ్లు
చేతి మర్గము, మర మర్గము, అల్లిక మర్గము అన్ని రకములైన నూళ్లు లభించును.
మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్,
కోడ్ : 250 (5 లైనులు) మధురై తంతి : "HARVEY"
బిల్లులు: మధురై, టుటికొరిన్, అంబాసముద్రం
5,00,000 మర కదుళ్లు 100 సెం. వరకు నూలు
నూళ్లయిచేయగల నూళ్లు : మడత నూళ్లు, చిక్కులేని నూళ్లు, అల్లిక నూళ్లు, కోడ, టీక్, కంటె నూళ్లు, ఒంటి మరియు మడత నూళ్ళు, మడత నూళ్ళకు క్రాస్‌బాల్ చుట్టలు నూలు తయారుచేయబడును.
ప్రత్యేకతలు: పగ్గములు — హీల్సు — కాబాబాస్ — సాడా బెల్టింగ్ డక్ — టైర్ కార్డ్ — కుట్టు దారములు
పారిశ్రామిక వరపులు: టైర్ కార్డ్ రాప్ ఫీట్సు—కాన్‌వాసెస్—బోర్డ్ & సాఫ్ట్—డక్స్—మల్టీ—ప్లై & కార్డ్ నూళ్ళు.
మేనేజింగ్ ఏజంట్లు:
ఏ. & ఎఫ్. హార్వి లిమిటెడ్.,
కోడ్: 420 (4 లైనులు) హెండర్సన్ బిల్డింగు, మధురై దక్షిణ ఇండియా తంతి: 'HARVE'

"ఇన్నాళ్ళు పుట్టపెరిగిన యిల్లు
విడిచి అత్తవారింటికి వెడుతున్నాళ.
పిట్టనింటికి పెట్టనింటికి
గౌరవము తెచ్చేలా మెలగాలమ్మా"

ఆమె నేడు క్రొత్త యింట్లో కాలుపెడుతోంది. ఈ క్రొత్త జీవితములో ఆమెకు ఆనందము అనురాగములు లభించాలి. జీవితములో ఎల్లప్పుడూ ఆమె సర్వసంపదలతో తులదూగాలి. ఆమె భర్త యిప్పుడే జాగ్రత్తపడి డబ్బు పొదుపు చేయుట ద్వారా ఆమె భావి భద్రముగా ఉండాలి.

ఆనందమయ జీవితము కొరకు ఆదాబాయండి..
బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఒక సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంటును ప్రారంభించండి!
బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితము: 1908)
హెడ్ ఆఫీసు: బరోడా
బ్రాంచీలు: భారతదేశములో 135 పైగా మరియు తూర్పు పాకిస్తాన్, లండన్, బ్రిటిష్ ఈస్ట్ ఆఫ్రికా, ఫీజి ద్వీపములలో బ్రాంచీలు కలవు
JWT-BB 2755

చైనీయులతో ఖంపాల పోరు

నేపాల్ సరిహద్దున సంఘటన: ఆరుగురి మృతి

కాట్మాండు, సెప్టెంబర్ 27: తూర్పు నేపాల్-టిబెట్ సరిహద్దువద్ద టిబెట్‌కు చెందిన ఖంపా తిరుగుబాటుదారులకు చైనా సైనికదళాలకు మధ్య జరిగిన తీవ్రమయిన కాల్పులలో 6 గురు చనిపోయినట్లు తెలుస్తోంది.

గత సంవత్సరం చైనీస్ కమ్యూనిస్టులకు, ఖంపా తిరుగుబాటుదారులకు మధ్య ఘోరమయిన యుద్ధం జరిగింది.

ఫ్యాక్టరీ దీపాలంకరణలో దీపమునకు ఫిట్టింగునకు ఒకే ప్రాధాన్యత

PHILIPS

మొత్తంమీద ఆదాకొరకు ఫిలిప్స్
ఫిట్టింగులు, దీపములు, పరికరములనే ఉపయోగించండి.



నేటి ఫ్యాక్టరీలో ఎక్కువ వాటిలో ఫిలిప్స్ వారి ఫ్లోరసెంట్ దీపములు, పరికరములతోపాటు ఫిలిప్స్ ఫిట్టింగులను స్పష్టముగా కోరుతున్నారు. వీటివల్ల
- ఎక్కువ వెలుతురు వస్తుంది
- వాటిని ఉపయోగించుటలోని ఖర్చు తగ్గుతుంది
- వాటిని వీటికి మాటికి మార్చే ఖర్చు తగ్గుతుంది
- కార్యములు ఎడతెగకుండా సాగగలవన్న నిశ్చయ మేర్పడి, అపాయములు తగ్గి, ఉత్పత్తి హెచ్చింపబడుతుంది.

పనితనమును వృద్ధిచేయుటకు, పనివారల హెచ్చు మనస్థైర్యముతో, సంపూర్ణ కార్యసాఫల్యతకు.... ఫిలిప్స్ వారి ఫ్లోరసెంట్ దీపములు, ఫిట్టింగులు, పరికరములు ఏర్పరచండి.



కొనవలసినదంతా — ప్రమాణము ఫిలిప్స్ ఫిట్టింగులను ఫిలిప్స్ వారి కొత్త పోలియెస్టర్ బాల్స్ సమకూర్చుతాయి.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

గంటల పంచాంగం

శ్రీ క్లీలనామ సం॥ భాద్రపద బ॥ చవితి 1961 సం॥ సెప్టెంబరు 28 గురువారం గు॥ చవితి ఉ. 7-3; కృత్తిక రా. 2-0; వర్జ్యం సా. 2-9 ల 3-44 తు.

బ॥ పంచమి సెప్టెంబరు 29 శుక్రవారం శు॥ పంచమి ఉ. 6-11; రోహిణి రా. 2-29; వర్జ్యం రా. 6-20 ల 7-58 తు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొనరించిన
పరవర యత్రియము తన మనంబున కగు దా
పొరుంకు నవి సేయుటనికి
వరాయుఁబుడు పరమధర్మపథముం జెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్లీలనామ సం॥ భాద్రపద బ॥ చవితి
గురువారం

క్షామపరిస్థితులు

తిరిగి రాష్ట్రంలో కొన్ని కొన్ని జిల్లాల్లో క్షామపరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులు ఇటు రాయలసీమలోను, అటు విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాల్లోను సంభవించాయి. నిరుడు ఇట్టి పరిస్థితులే ఈ జిల్లాల్లో ఏర్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా క్షామనివారణ పథకాలను అమలుజరుపుతానని హామీ ఇచ్చింది. కాని ఆ పథకాల అమలు జరుగుతున్న లక్షణం గాని, అందువల్ల ఈ ప్రాంతాలకు క్షామబాధ నివారణం అవుతున్నసూచనగాని ఎక్కడా కన్పించడం లేదు.

నిరుడు క్షామం వచ్చినప్పుడు దాని నివారణకు చిల్లరపథకాలతోను, తాత్కాలిక కార్యక్రమాలతోను లాభంలేదని, అట్టి కార్యక్రమాలవల్ల డబ్బు వృథావౌతుందంతప్ప, పని ఏమీ జరగదని హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వంకూడా అప్పటికి ఆ హెచ్చరికను గమనించి శాశ్వత కార్యక్రమాలను ఏర్పాటు చేయగలనని మాట ఇచ్చింది. కాని తీరా తిరిగి క్షామ పరిస్థితులు ఏర్పడినందువల్ల ప్రభుత్వం ఇచ్చిన ఈహామీ హామీ మాత్రంగా వుండిపోయిందని తేలిపోతున్నది.

రాయలసీమలో క్షామ నివారణకు ఎటువంటి పనులు జరగవలసివున్నదీ తేల్చేనిమిత్తం ఇంతవరకు చాలా పరిశీలనలు జరిగాయి. అయితే ఆ పరిశీలనాంశాలను ఇంతవరకు ఎవ్వరూ పట్టించుకున్నట్లే కన్పించదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 14 ఏళ్లు దాటిపోయినా తలోగా రెండు అభివృద్ధి ప్రణాళికలు అమలు జరిగినా, రాష్ట్రంలో అనాదినుంచి క్షామ ప్రాంతాలుగా వుంటున్న ప్రాంతాలు క్షామప్రాంతాలుగా మిగిలిపోతూ వుండడమే ఆశ్చర్యం వేస్తున్నది. ఈ రెండు ప్రణాళికలలో ఈ క్షామప్రాంతాల అభివృద్ధి నిమిత్తం జరిగిన కృషి ఏమిటని కూడా ప్రశ్నించవలసి వస్తున్నది. గోపాల అయ్యర్ నివేదిక, వి. వి. సుబ్బారావు నివేదిక, భట్టాచారి నివేదికలలోని సిఫార్సులు ఇంతవరకు ఎన్ని అమలు జరిగాయి? అవి అమలు జరిగినందువల్ల ఎటువంటి ఫలితాలు లభించాయి? ఈ విషయం రాష్ట్రప్రజలు తెలుసుకోగోరుతున్నారు.

రాయలసీమలో నేమి, విశాఖ శ్రీకాకుళంజిల్లాల్లో నేమికరువులు ఏర్పడ్డం ఇప్పటి సంగతి కాదు. అనాదినుంచి ఆ జిల్లాలో పరిస్థితులు ఇట్లాగే వుంటున్నాయి. ఇప్పుడు విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లోపరిస్థితులు, రాయలసీమ పరిస్థితుల అంతటి ఘోరంగానే వున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంతేగాక, ఈ పరిస్థితులు ఇట్లా ఏర్పడ్డానికి దైవికమైన కారణాలే గాక మానుషమైన కారణాలు కూడా కొన్ని వున్నట్లు తేలుతున్నది. చిన్ననీటి వనర్లకు సంబంధించిన కార్యక్రమాలను రెవిన్యూ శాఖవారు జిల్లాపరిషత్తులకు, పంచాయతీ సమితులకు అప్పగించడంలో ఆలస్యము; ఆ అప్పగించినప్పుడు కూడా అందుకు సంబంధించిన విధులను సరిగ్గా అప్పగించకపోవడము, బకాయిలను మాత్రం అప్పగించడము, ఇన్నింటివల్ల దాదాపు అన్ని జిల్లాల్లోను ఒక్క సంవత్సరం పాటు అన్ని పనులు మొండిపడిపోయినట్లు తెలుస్తున్నది. దీనికి తోడు కొన్నికొన్ని జిల్లాల్లో వర్షపాతపు లెక్కలను తీసే ఏర్పాట్లు కూడా లేవంటే నిజంగా ఘోరమే.

వీటిని అన్నింటిని బట్టి రాష్ట్రంలో కార్యనిర్వహణ అన్నది ఎంత అరాచకంగా కొనసాగుతున్నదీ తెలుస్తున్నది. ఈ పరిస్థితులు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కేంద్రప్రభుత్వం దృష్టికి వచ్చినందుకు సంతోషించవలసి వుంది. కేంద్రం ఇప్పుడు రాయలసీమలో క్షామనివారణ నిమిత్తం ఒక బృహత్పథకాన్ని రచించబోతున్నదని ముఖ్యమంత్రి వెల్లడిచేస్తున్నారు. ఈ రాయలసీమజిల్లాల జాబితాలో విశాఖ పట్నం, శ్రీకాకుళం జిల్లాలను, తెలంగాణాలో వెనకపడివున్న మరికొన్ని జిల్లాలను కూడా చేర్చవలసి వుంటుంది. ఈమధ్య రాయలసీమ శాసన సభ్యుల సమావేశంలో సూచించినట్లు చిల్లర పథకాలతో, చిల్లర కార్యక్రమాలతో ఈ క్షామాన్ని నివారించడం సాధ్యంకాదు. శిస్తురెమిషన్‌లు, పన్నులవసూళ్లనిల్పుదల, చౌకడిపోలు, గంజి కేంద్రాలు, కరువురోజుల మొదలైనవన్నీ తాత్కాలికమైన కార్యక్రమాలు, ఇవి ఇప్పటికి చాలాకాలం నుంచి అవసరనైవేద్యం పద్ధతిలో అమలు జరుగుతున్నాయి. కాని క్షామ పరిస్థితులు ఆర్థిక సంక్షోభం మాదిరిగా తయారవుతూనే వున్నాయి. ఈపరిస్థితిని తొలగించాలి అంటే శాశ్వత కార్యక్రమాన్ని వేసుకొని అమలు జరపవలసి వుంటుంది. ఇందుకు కేంద్రం సహాయంచేసే ఎత్తు కూడా ఇప్పుడు కన్పిస్తున్నది. ఒకవేళ కేంద్రం సహాయంలేక పోయినా, రాష్ట్రప్రభుత్వమే ఒక శాశ్వత క్షామ నివారణ పథకాన్ని తయారుచేయించి, దానిని విధిగా అమలుజరపవలసి వుంటుంది. అది రాష్ట్ర ప్రభుత్వ కనీసబాధ్యత.

"తగ్గింపు ధరలకు రానూ పోనూ రైలుటిక్కెట్లు"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: దసరా, దీపావళి, క్రిస్టమసు పండుగలకు గానూ; రానూ పోనూ టిక్కెట్లు కొనే మూడు తరగతుల ప్రయాణీకులకు అలి ఒకటింపుప్పాలు అదనం విలువమేరకు లభించగలవని ఒక అధికారప్రకటన తెలియజేస్తున్నది.

దసరా తిరుగుదల టిక్కెట్లు అక్టోబరునించి, 19 వ తేదీదాకా యిస్తారు. దీపావళికి అక్టోబరు 27 నించి నవంబరు 9 వరకూ, క్రిస్టమస్‌కి డిసెంబరు 5-1962 సం॥ నించి 15 జనవరి 1962 వరకూ యిస్తారు. ఈ టిక్కెట్లు 240 మైళ్ల దూరంగల స్టేషన్లకు మాత్రమే యిస్తారు. 15 రోజులపాటు యివి చెలామణీ అవుతాయి.

పాట్నాలో కాంగ్రెస్ మహాసభకు ఏర్పాట్లు

ఆహ్వాన సంఘం అధ్యక్షుని వెల్లడి

పాట్నా, సెప్టెంబరు 26: అనుకున్న ప్రకారం కాంగ్రెసు సమావేశాన్ని పాట్నాలో ఏర్పాటు చేయటానికి సంపూర్ణ కృషి జరుగుతున్నదని భారతజాతీయ కాంగ్రెసు ఆహ్వాన సమితి ఛైర్మన్, శ్రీ ఎ. క్యూ. అన్సారీ నేడు ప్రెస్ ట్రస్టు విలేఖరికి తెల్పారు.

అయితే ప్రకృతి కక్షలు ఎదురు తిరగటంవల్ల చేస్తున్న పనికి అంతరాయం కలుగుతున్నదని వారు వెల్లడి చేశారు. సమావేశం ఏర్పాటు చేయటానికి మొదట నిరయించుకున్న ప్రాంతం. పాట్నా దక్షిణ భాగంలోని కంకర్‌బాగ్ మూడుసార్లు పూసిపూసి నడిచదరంలో బాగా మునిగిపోయినందున అచటికాని సాగలేదని వారు తెల్పారు.

సమావేశం ఏర్పాట్లు పూర్తి కావటానికి మరికొంత వ్యవధి కావాల్సి వుంటుందని శ్రీ అన్సారీ తెల్పారు. శ్రీ సంజీవ రెడ్డి జూలై మాసాంతంలో పాట్నా విచ్చేసినప్పుడు, సమావేశాన్ని జనవరి 4 నుంచి జనవరి 7 వరకు ఏర్పాటు చేయాలని మాట మాత్రంగా సూచించారు. రానున్న సర్వ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లు పంపుకోవటానికి తగు వ్యవధి వుండేలాగున, సమావేశాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేయటానికి వీలుగా ఈ తేదీలను సముచితంగా మార్చుకోవచ్చని వారు స్పష్టంచేశారు.

బెల్గ్రేడ్ సభ స్వభావ ప్రభావాల పరిశీలన

[నిన్నటి తరువాయి]

శ్రీ ఎ. వి. షెర్మన్

అంటే దీనిఅర్థం పాశ్చాత్యవిధానాలు నిస్తేజంగా వుండాలనిగాని, జరిపిన దానికి వారు పశ్చాత్తాపపడాలనిగాని, లేదా, వారు తటస్థరాజ్యాలను నిస్సహాయంగా వదలి దూరంగా పోవాలనిగాని గాదు. ఇంతవరకూ, వారికి వచ్చిన అనుభవంతో కూడా, తటస్థరాజ్యాల దృక్పథాన్ని దృష్టిలో వుంచుకొని, తమ విధానాన్ని మార్చుకోమని మాత్రమే దీని అర్థం.

"ఈ రాజ్యాలను ఉత్సేయడం ద్వారాగాని మరో విధంగాగాని మంచి చేసినందామనుకున్నా అదంతా మంచిపని కాదు. ఓటమిని కోరడమే కావచ్చును. వాస్తవానికి నిన్న మొన్నటి తన పెరదు అవదగ్గ యీ రాజ్యాలలో పాశ్చాత్య రాజ్యాలు కమ్యూనిస్టులతో పోటీపడాల్సిన స్థితి ఏర్పడింది.

పాశ్చాత్య రాజ్యాలతో పెంటనే ఒడంబడికే ఏదేనా జరగాలి అనుకుంటే నిజానికి పాశ్చాత్య రాజ్యాల మాట అటుంచి, తటస్థరాజ్యాలే తమ తమ అభిప్రాయాలను పునరాలోచించుకోవాల్సి వుంది.

శ్రీ నెహ్రూ అందుకనే తటస్థ రాజ్యాలు తమ శక్తిసంపన్నతను సరిగా గుర్తించాలనీ, తమ అభిప్రాయాలను కూడా స్పష్టంగా వెల్లడి చేయాలనీ, కొందరు నాజర్ లాంటివాళ్ళు "అవసరం నొచ్చరించారు.

ఐతే బెల్గ్రేడు రాజ్యాల బలహీనతే వాళ్ళు ఖచ్చితమైన ఏ నిర్ణయానికి రాలేకపోడంలోనే అగుపిస్తున్నది. ప్రపంచ సమస్యలమీద వారు ఎటువంటి నిర్ణయం తీసుకోడంగాని లేదా దానిపై ప్రభావం గానీ చూపడంగాని చెయ్యలేక పోయారు.

ఐతే వారు కలిసిచేసే పనులు లేదా విడివిడిగా చేసేపనులు, యీ రెండూ కూడా ప్రపంచంమీద చాలినంతి ప్రభావం చూపెడుతున్నాయి. ఆ స్థాయికి వారు చేరుకున్నారు.

ఇంతవరకూ బెల్గ్రేడి సమావేశంలో పాల్గొన్న రాజ్యాలు—తతిమ్మాఅలాంటి రాజ్యాలు కూడా—క్రమేపీ, ప్రపంచ శక్తులు రష్యాశిబిరి మొగ్గడం గమనిస్తున్నారు ఉద్దేశ పూర్వకంగానో; అప్రయత్నంగానో వారి విధానాలు కూడా దీనికే దోహదించి, పశ్చిమరాజ్యాలకు వ్యతిరేకత పెరుగుతున్నది. ఐతే పూర్తిగా పశ్చిమరాజ్యాలకు వ్యతిరేకంగా ప్రపంచశక్తిని పెంపొందించేందుకుకొందరుపనుకొడుతున్నారు. కాని నాజర్ లాంటివాళ్ళు "అవసరం వచ్చినప్పుడు బ్రిటిషు సింహం తోక మెలిపెట్టడానికే రష్యన్ ఎలుగునుకూడా తోక మెలి పెట్టవచ్చును లే" అనే నమ్మకంతోవున్నారు. కొందరు లోపాయికారిగా భయపడుతూ బయటికిమాత్రం నిండుగా కనబడుతూవుంటే మరికొందరు అటువంటి అవసరం వస్తుందా అన్న తలపోతలే మానుకుంటున్నారు. కాని రష్యా ఆధిపత్యాన్ని అతిక్రమించడానికియింతకంటే మంచిఅగునపరిస్థితులు కనపడవని వారెరుగరు. అది గ్రహించి నప్పుడుగాని తాము ఎక్కిన కొమ్మను నరుక్కుంటున్నామని వారికి తెలియగలదు. ఇదివరకు తటస్థంగా వుండడమే అవినీతి అన్నట్లుగా, జాన్‌ఫాస్టర్ డల్లస్ అన్నారు గాని, యీ సమావేశంలో వక్తలందరూ, తటస్థంగా వుండడమే నీతిదాయక మన్నట్లుగా మాటాడారు. ఈ నైతికసూత్రాలను రాజకీయాలలో ముడిపెట్టడం ఎందుకంటే, ప్రచ్ఛన్నయుద్ధం, ప్రపంచం యిప్పుడు రెండుగుర్కొంటున్న క్లిష్టస్థితి అత్యంతవేడుగ కనుక యిలాంటి వాటినుంచి తప్పించుకోజాలమనే.

ఐతే క్యూబావారు మాత్రం యింతకు కారణాలను పాశ్చాత్య సామ్రాజ్యకాంక్షకు అంటగట్టారు. ఐతే ఎక్కువమంది ప్రతినిధులు యిలా "కూటము"లుగా విడిపోడం కేవలం అవసరం కొద్దీ జరిగిందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఐతే యింతకు రష్యావారి రాజ్యకాంక్షయేనా కారణంఅన్నమాటనుబహిరంగంగా ఎవరూ ఒప్పుకోరు. అయితే ముందు కారణా లేమిటో తెలుసుకోకుండా ప్రపంచ సమస్యల నెలా ఎదుర్కోవాలో ఎవరు చెప్పలేరుగదా!

ఐతే తాము యీ సమస్యల విషయంలో తీసుకొనదగ్గ చర్య వారు తీసుకోవాలనే అనుకుంటున్నారు. గనుక—యింకా వారు నిర్ణయించుకోవలసి వున్నది.

అయితే అత్యంత ప్రాధాన్యం గల యిట్టి సమస్యల మీద తాము ఎక్కడ వున్నదీ తెలుసుకోకుండా ఎవరు మాత్రం నెయగలనిర్ణయం ఏమంటుంది? ఇకపోతే పరిస్థానం పీరి ఆశయాలకు అవసరాలకు అనుగుణంగావుండి రెండు అగ్రరాజ్యాల సాయిలో వుండగలదా అన్నది ప్రశ్న.

ఇకపోతే వారు తమ ఐక్యతనూ, తాటస్థ్యాన్నీ ఒకేమాదిరిగా భావించినట్లే తేతిమ్మాప్రపంచంలాంటిసందిగ్ధావస్థలోనే వారూ పడిపోరా?

బెల్గ్రేడు పైనిమన్వయలకు సమాధానాలు యివ్వలేక పోయింది. అది ఆయాదేశాల ఆశయ వాదులమీద అధికారంలోవున్న నాయకులమీదా—వారి సదాశయం వీటికి సమాధానాలు కనుక్కొడమే గనక—ఆధారపడి వున్నది.

తూర్పుజర్మనీలో యుద్ధప్రచారసాహిత్యం

తూర్పుజర్మనీలో నేడు గమనించదగిన విశేషాలలో యుద్ధసాహిత్యం పట్ల అధికారవైఖరి ఒకటి. సోవియట్‌దళాల సహాయంతో అక్కడ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి, ఈ అధికారవైఖరి తరుచు మారుతూ వచ్చింది. మొదట్లో అతివాదసాహిత్యం యుద్ధవ్యతిరేక ధోరణిలో వుండేది. ఆ తరువాత స్టాలిన్‌వాదా నేబట్టారు. సోవిలిజం కోసం యుద్ధం అవసరమన్న ధోరణిలో ఇది పడిచింది. కాని 20 వ సోవియట్ పార్టీ కాంగ్రెసు మళ్ళీ వెనక్కి వెళ్ళింది. సాహితీ నైపుణ్యగల గ్రంథాలకే ఆదరణ కొచ్చింది. అవి విరివిగా అచ్చుఅయ్యాయి. వీటిల్లో స్వేచ్ఛ ఎక్కువగా కనబడింది. అది అధికారులకు కంటకప్రాయమైంది. 1957నుంచి తీవ్రస్థాయిలో యుద్ధసాహిత్యం ఉత్పత్తి అయింది. అంతా ఇటీవల వెలువడిన "అయుధాలు ధరించండి" అన్న గ్రంథంలో ద్యోతకమైంది. కుమారి శాబైన్‌బ్రాండ్ తూర్పుజర్మనీలో చాలాకాలం వున్నది. ఆమె నేటి జర్మన్ సాహిత్యధోరణులను ఈ వ్యాసంలో బాగా వివరించింది—సం.

కుమారి శాబైన్ బ్రాండ్

హాన్స్‌బ్లీఫర్ 1925 లో జన్మించారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో వైద్య శాఖలో పనిచేశారు. మంచి నాటికలు రచించారు. ఎర్నెస్ట్ బ్లాస్ శిష్యుడు కూడాను. "ది కేవ్ ఆఫ్ చేరీ జోలీ" అనే కథ రచించారు. ఇది పోలెండులో సమాధికాబడిన జర్మన్ సైనికుల కథ. ఇందులో వీరుగురు సైనికులు డైనమైట్ వుంచిన ఒక సొరంగదిలో బంధింపబడి క్రమంగా పిచ్చెక్కి ఎలా మరణించిందీ చిత్రించారు.

మిట్టి ద్యూపరీ వర్గాంగ్ ప్రచురించిన కథలలో రెండు చాలా ఆకర్షించాయి. ఇందులో ఒకటి ఆ సంస్థ సంపాదకుడు మార్టిన్ గ్రెగర్ డెలిన్ రచించినది. "మ్యూన్ బిత్ ది స్టార్ వాచ్" అన్న అయిన కథ అణుయుద్ధం ప్రారంభానికి కొద్ది సెకండ్లు మునుపు మానవుని భయాందోళనలు హృదయంగా వర్ణించింది. జీవితాలే చమురుగా ఒక కోట చేరినట్లు మానవుడు అలా చిత్రిస్తాడు. అతని దృష్టిలో ఒక మిటారు పుతుంది. ఇక ఆ చిత్రణ చదవవలసిందే. మధ్య మధ్య భయం, తెగువ, మరోవైపు లెఖ్ఖపెడుతున్న కిట్టం... ఆ ఉత్సుకత ఎంతో చక్కగా ఆకర్షించింది.

రెండవవారు ఎగన్ గంథర్. ఈయన 1927 లో జన్మించారు. ఒక సామాన్య కార్మికుని కుమారుడు. "సర్వవాశనం" అనే ఒక కథలో బ్రర్రు లెక్కిన నాజీ ఒక అమెరికన్ పైలటునికు చిత్రవధ చేయాలంటాడు. మానవుని ఎంతదారుణంగా హింస పెటవచ్చో అంతా ఈకథలో నేర్పుగా చిత్రీకరించబడింది.

బెర్లిన్‌కు చెందిన కొరల్ మండ్ స్టాక్ రెండు కథలు వ్రాశారు. ఈయన పోలార్ ప్రాంతంలో తిన అనుభవాలు ఆధారంగా వీటిని రచించారు. ఇవి "టు టిలాస్ట్"—"డెత్ ఆన్ ఫ్రంటియర్". నిల్చున్న పళంగా గడ్డకట్టుకుపోయేటంతటి చలిలో ఒకరు స్వీడన్‌కు పారిపోవడానికి చేసిన ప్రయత్నాలు ఇందులో వర్ణించారు: మూడవకథ "ది అవర్ ఆఫ్ డీట్రిచ్ కొనాడీ"లో ఒక నాజీ అధికారి ఒక పోలిష్‌యూదు రక్షితను ప్రేమించి మానసిక సంఘర్షణకు లోనైన ఇతి వృత్తాన్ని తీసుకుని పాఠకుల అభిమానం చూరగొన్నారు.

ఇక ఈ యుద్ధ శక్తికి రచయితలలో ఇప్పటగిన మరొకరు శ్రీ హారిబర్క్. ఈయన 1927 లో జన్మించారు. నవలలు కూడా వ్రాస్తుంటారు. "ది అవర్ ఆఫ్ ది జెడ్ ఐస్" అనే నవల తూర్పుజర్మనీ యుద్ధ సాహిత్యంలో అత్యున్నతిస్థానం పొందింది. పశ్చిమ జర్మనీలో వెలువడ్డ గ్రంథాలలో జెనిత్‌కైనా దీనిని సగర్వంగా పోల్చుకోవచ్చు. తూర్పు రంగంలో ఒక గాలి గుమ్మటం దరిలో ఎలా పనిచేసింది, ఎట్టి ఘాతుకాలు అంతా ఈకథలో నేర్పుగా చిత్రీకరించబడింది. ఇందులో వివరించారు. దీనిలోని భాష పటిమ, తీవ్రత, వ్యాఖ్యలోని నిశితత, నైపుణ్యి, ప్రత్యేకించి చెప్పుకోవాలి. శత్రువు కోల్పులకు సగం ధ్వంసమైన బర్బిలో ఈదళ సభ్యులు జూరాలు వాయిందు కుంటూ కాలక్షేపం చేసిన దృశ్యం ఎంతో ఉత్సుకత కలిగిస్తుంది.

(సశేషం)

రష్యాతో హాసన్ ప్రేమకలాపం

రాజభవనం జవాను హత్యకేసు విచారణలో నేరారోపకుల కథనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26: రాజభవన జవాను మహమ్మద్ పాషు హత్యా నేరంలో నిందితులుగా పేర్కొనబడుతున్న మహమ్మద్ బిన్ హాసన్, సయ్యద్ ఇబ్రహీమ్‌షాల విచారణను అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ బి. భాస్కర నిన్న ప్రారంభించారు.

ఈ అభియోగంలో ప్రత్యక్ష సాక్షి అయిన మృతుని భార్య రబియాబేగం మెహియుద్దీన్, అబ్దుల్లా లతీఫ్ అనే మరోముస్లిం సాక్షులను నేరారోపకులు కోర్టులో ప్రవేశపెట్టారు.

ఈ అభియోగం మీద సెషన్సు న్యాయమూర్తి విచారణ జరుపుతారు.

మహమ్మద్ బిన్ హాసన్ తన భార్య సోదరి అయిన రబియా బేగమ్‌ను ప్రేమిస్తూ ఉండేవాడనీ, అప్పుడామె అని వాంగ్మూలమనీ, యీ హత్య దొక్క ఉద్దేశ్యాన్ని నివరిస్తూ నేరారోపకులు పేర్కొన్నారు. హాసన్ ఆమెను వివాహం మాడటానికి సిద్ధపడ్డప్పటికీ, ఆమెతండ్రి అందుకు నిరాకరించి రబియాను పాకిస్థాన్‌కు పంపివేసినట్లు సిఫార్సులను ఖురాన్ చేస్తారు.

నాయకత్రయంవారు మరికొన్ని సాక్ష్యములకు ఈ క్రింది వారి పేర్లను సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది:

ఇచ్చాపురం: టి. ప్రసాద్ రంగబాబు, యలమంచిలి: వీసం సుబ్బారాయుడు, యల్లవరం: బోడి మల్లికార్జునుడు, జగయ్యపేట: గాలేటి వెంకటేశ్వర్లు, పేదికాకాని: గుంటుపల్లి సూర్యనారాయణ, అద్దంకి: బాచిన అప్పారావు, సరసారావుపేట: సి. రామయ్యచౌదరి, నుగ్గిరాల: యల్. లక్ష్మీరెడ్డి, పలేవపల్లి: పేదూరి జాగేశ్వరరావు, మాచర్ల: యం. శేషనాయక్, మారూరు: యస్. వెంకటేశ్వర్లు, అమ్మనబోలు: యం. పున్నయ్యచౌదరి, గూడూరు (కిజ్వా): పర్రి అదికేపయ్య, కిమిలాపురం: వి. వెంకటరెడ్డి, నరసరావుపేట: పయనాల గణేశ్వరరావు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, సెప్టెంబరు 26: విశాఖపట్నం జిల్లా, తూర్పుపలి రైతులు 400 మంది ఇవాళ సాయంత్రము రాజభవనంలో గవర్నరును దర్శించారు.

గవర్నరు, అసెంబ్లీ లోని ఓంకారస్వామి దేవాలయమును సందర్శించి గవర్నరుగారు నిమజ్జనోత్సవములో పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం

అక్టోబర్ 10 సమావేశంలో ఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 27: ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలసంఘం నియమించిన వాయకత్రయం శ్రీ పల్లంరాజుగారి ఇంట్లో నేటిసాయంత్రము సమావేశమై తెలంగాణా జిల్లాలకు సంబంధించిన కాంగ్రెసు అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసుసంఘం సాయంత్రము 4 గంటలకు గాంధీభవన్‌లో సమావేశమై తెలంగాణాలోనుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఎన్నికల సంఘం మరల అక్టోబరు 10 న సమావేశమై కేంద్రఎన్నికలసంఘానికి పంపవలసిన సిఫార్సులను ఖరారు చేస్తారు.

వాయకత్రయంవారు మరికొన్ని సమాచారము ఈ క్రింది వారి పేర్లను సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది:

ఇచ్చాపురం: టి. ప్రసాద్ రంగబాబు, యలమంచిలి: వీసం సుబ్బారాయుడు, యల్లవరం: బోడి మల్లికార్జునుడు, జగయ్యపేట: గాలేటి వెంకటేశ్వర్లు, పేదికాకాని: గుంటుపల్లి సూర్యనారాయణ, అద్దంకి: బాచిన అప్పారావు, సరసారావుపేట: సి. రామయ్యచౌదరి, నుగ్గిరాల: యల్. లక్ష్మీరెడ్డి, పలేవపల్లి: పేదూరి జాగేశ్వరరావు, మాచర్ల: యం. శేషనాయక్, మారూరు: యస్. వెంకటేశ్వర్లు, అమ్మనబోలు: యం. పున్నయ్యచౌదరి, గూడూరు (కిజ్వా): పర్రి అదికేపయ్య, కిమిలాపురం: వి. వెంకటరెడ్డి, నరసరావుపేట: పయనాల గణేశ్వరరావు.

తేనెలు

విజయవాడ-రేణిగుంట రైళ్లు

ఆర్యా, యాత్రాస్థలమైన తిరుపతికి చేలాది యాత్రికులు దేశదేశాంతరాలవారి దర్శనార్థమై వస్తూవున్నారు. అందుకు గాను రైల్వే బోర్డువారు, ప్రత్యేక మెయిల్ బళ్లలో త్రూక్యాబిన్‌లను రేణిగుంటవరకు నడిపి, ప్రత్యేకముగా కొన్ని ప్యాసింజరు బళ్లను వేసి చేసిన సదుపాయాలను కొనసాగిస్తే మేము. తిరుపతి ప్రయాణీకుల నిమిత్తమై కోస్తా ఆంధ్ర ప్రాంతమునుండి నడుపుతున్న నెం. 80, 79 విజయవాడ-రేణిగుంట ప్యాసింజరు బళ్లు, కోస్తా ఆంధ్ర ప్రాంతమంతటికి అందుబాటు ప్రయాణమునకు అనువుగా లేవు. నెం. 80 ప్యాసింజరు విజయవాడనుండి ఉదయం 6 గంటలకే బయలుదేరుటవలన సులభ్యులనుండి ఆయా గ్రామాలలో బస్సులలో వచ్చువారు దీనిని అందుకోవడం దుర్లభమవుతుంది. అదేరీతిగా గుంటూరు-చీపురుపల్లి బ్రాంచిలైన్లవారికి జరుగుతూ వుంది. అందునే యీ బండిలో తిరుపతి వెళ్లువారిని వెళ్లమీద లెక్కలు వెల్లవలసి వస్తున్నట్లు రైల్వేవారి లెక్కలే సూచిస్తున్నాయి. నెం. 79 ప్యాసింజరులో తిరుపతినుండి వచ్చే ప్రయాణీకులు వుంటున్నా అర్ధరాత్రిలో - తెనాలి-విజయవాడలంగు కనెక్షన్ రైలెయిన్నులేని సమయములో వచ్చుటవలన యిందలి ప్రయాణం కష్టమయంగా వుంటున్నది. కోస్తా ఆంధ్ర ప్రాంతమంతటికి అందుబాటు ప్రయాణములు చేయుటకు అనువుగా వీటి వేళలలో పూర్తి మార్పులుచేసి, వీటిని లోకల్ రైలెయిన్నుగా గాక, దూర ప్రాంతపు బళ్లుగా వాల్టేరు-రేణిగుంటల మధ్య నడుపునట్లు చేయు అవశ్యకత యెంతో కన్పిస్తున్నది.

ఇప్పుడు నెం. 78, 72 వాల్టేరు మదరాసు వ్యాసింజరు బళ్లు ఒకదానివెంట మరొకటి ఆంధ్రప్రాంతము నుండి మదరాసుకు వెళ్లుతూ వున్నాయి. వాల్టేరులో బయలుదేరునపుడు వీటిమధ్య లేదా 8 గంటలు వున్నా, ముంగు బయలుదేరు 78 పార్శిల్ ప్యాసింజరు యగుటవలన, 72 కన్నా 78 కు రన్నింగు టైం యెక్కువగా వుండుటవలన యీ వ్యవధి కొస్తా హరించుకుపోయి (లేటుగామారి) రెండు బళ్లు ఒకే కాలములో జంటమార్గములబడి "జంట" గా మదరాసువైపు పరుగులు జరుగుచున్నది. అంతేగాక ఆంధ్రప్రాంతము నుండి మదరాసుకు వెళ్లు ప్యాసింజరుబండి ఉదయకాలములో లేనికారణ యెంతో కన్పిస్తూ వుంది. అందున 78 కు వాల్టేరులో అర్ధరాత్రి 12 గంటలప్పుడు లు గా సాయంత్రం 4½ గంటలకు బయలు దేరునట్లు చేయుచో, అది విజయవాడకు తెల్లవారి 6 గం. లకు చేరుతుంది. అక్కడనుండి 60 ప్యాసింజరు బయలు దేరుటలోగా మదరాసుకు నడుపుచో ఆంధ్ర కోస్తా ప్రాంతములవారు మదరాసుకు ప్యాసింజరుబళ్లలో ఉదయం, సాయంత్రములందు వచ్చు అవకాశము గల్గుతుంది. ప్రస్తుతము విజయవాడనుండి బయలు దేరుతున్న 80 ప్యాసింజరును, ప్రస్తుతం 78 నడుస్తున్న వేళలలో వాల్టేరు-రేణిగుంటలమధ్య నడుపుచో ప్యాసింజరు బండిలో తిరుపతి వెళ్లు అవకాశము కల్గుతుంది.

నెం. 79 ప్యాసింజరు బయలుదేరుటకు ॥ 10 గం. లనుండి సా॥ 7 గం. లకు మార్చి రేణిగుంటనుండి - వాల్టేరువరకు నడుపుచో తిరుపతినుండి వచ్చు ప్రయాణం కోస్తా ఆంధ్రులకు సుఖమయంగా వుండగలదు. రేణిగుంట నుండి యీ బండి ముందుగా బయలుదేరుటవాన గూడూరు - విజయవాడల మధ్య నెం. 77, 79 ప్యాసింజరుబళ్లకు ప్రస్తుతం వున్న 10 గం. ల వ్యవధిని తగ్గించి, నెం. 17 జనతా వేళలను పూర్తిగా మార్చినందున గల్గిన లోటును పూడ్చి అవకాశము గల్గుతుంది.

విజయవాడ - రేణిగుంటలమధ్య నడుస్తున్నబళ్లమ, వాల్టేరు-రేణిగుంటలమధ్య నడుపుచో ప్రస్తుతమున్న రెండుబళ్లికాక మరో రండుబళ్లు (రైలెయిన్లు) కావలసిన స్థితి. క్యాలకీల లోటులో యీ పనిచేయుట కష్టంగా కన్పిస్తూ వుంటుంది; నెం. 419 విజయవాడ-కోకినాడ, నెం. 420 రాజమండ్రి-విజయవాడ, లోకల్ ప్యాసింజరుబళ్లను రద్దుపరచి, 79, 80 ప్యాసింజర్లు బళ్లకు సూచించిన వేళలకు వాటి వేళలను సమన్వయ పరుచుచో అదనంగా కావలసిన రెండు రైళ్లిల్లభిస్తాయి.

(కాకరం), మంచాల నరసింహారావు.

* * *

సంగం జాగర్లమూడి రైల్వే స్టేషనులో టిక్కెట్లకొరత

ఆర్యా, గుంటూరు, తెనాలి రైల్వే లైనులో సంగం జాగర్లమూడి రైల్వే స్టేషనుగలదు. ఇది సంగంజాగర్లమూడి, కొలపాడు, శేకూరు, పమ్మూడి మొదలగు 4, 5 గ్రామములకు కూడలిస్థలంలో యున్నది. యిచ్చటనుండి సుమారు రోజుకు 300 మంది ప్రయాణము చేయుదురు. రెండు సూసములనుండి ఈ స్టేషనులో అటు తెనాలికిగాని ఇటు గుంటూరుకుగాని టిక్కెట్లులేక ప్రయాణీకులు నానాయిబ్బంది పడుచున్నారు. 4, 5 సరికి కలిపిగాని స్టేషనుమాస్టరు ప్యాసు వ్రాసి యివ్వటములేదు. బండి టైముకు వచ్చినవారికి ప్యాసు ఆలస్యకారణముచే బండిఅందక తిరిగిపోవుచున్నారు. ముఖ్యముగ స్త్రీలు, పిల్లలు మరింత యిబ్బందిపడుచున్నారు. గౌన రైల్వే అధికారులు ఎట్టి అవస్థయుచేయక వెంటనే సదరు సంగంజాగర్లమూడి రైల్వే స్టేషనుకు టిక్కెట్లు సప్లయిచే

భారత విదేశాంగ విధానం మోరంగా విఫలమైంది

వ్యాపారం, వ్యాకచక్యం లోపించడమే ముఖ్యకారణమని ఆచార్య కృపలాని విమర్శ

బొంబాయి, సెప్టెంబర్ 26:

"భారత విదేశాంగ విధానము పూర్తిగా విఫలమైంది. కొన్ని ప్రశంసనీయమైన సూత్రాలు దీనికి ప్రాతిపదికగా విదేశాంగ విధానంలో వ్యూహము, ఎత్తుగడలు కొరవడడమే యిందుకు కారణము" అని ఆచార్య కృపాలని నేడిక్కడ ప్రకటించారు.

"మన అంతర్జాతీయ సంబంధాలపై పత్రికలు నివేదనలు" అన్న విషయంపై బొంబాయిలో మాట్లాడుతూ ఆచార్య కృపాలని యింకా అన్నారు:

"భారత విదేశాంగ విధానానికి ప్రాతిపదికలైన సూత్రాలు బాగానే వున్నవి. కాని యుద్ధవ్యతిరేకత, వేరు అంతర్జాతీయ సమస్యల శాంతియుత పరిష్కారానికి సంప్రతింపులు జరుగుచుండవలసిన ఒక్క విషయానికి ఉత్తేజకారం కాదు. పిల్లలుకూడా శాంతికోరుకుంటారు. పిల్లలుకూడా యుద్ధాన్ని ప్రారంభించలేరు. 1939 లో జర్మనీపై యుద్ధాన్ని ప్రకటించింది బ్రిటనే.

విదేశవిధానంలో వ్యూహము, ఎత్తుగడలు కొరవడినందు వలన భారతకు యిప్పుడు అటు పాశ్చాత్యదేశంలోగాని, యిటు ఆసియాలోగాని మిత్రదేశాలు లేవు.

చరిత్రలో ఒక్కోసారి, ఒక దేశం యొక్క విదేశవిధానం ఆ దేశంయొక్క భవిష్యత్ శ్రేయస్సుకు ఆధారమై పడిగాపుంటుందని తెలుస్తుంది. నేడు బ్రిటన్‌కూడా అంతర్జాతీయ బాధ్యతల కంటే స్వప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేందుకు సిద్ధపడింది. ఈ విషయం కాంగో విషయంలోను, పోర్చుగల్‌ను బలపరచడంలోను విదితమవుతుంది.

భారత్ ప్రపంచానికి పంచశీలను బోధిస్తున్నది. అయితే స్వప్రయోజనాలు కాపాడుకోకుండా వుండటంలో తీవ్రమైన పొరపాటును చేసింది. పంచశీలసూత్రాల్లో మొదటిది సహజీవనం. ఈ సూత్రాన్ని విశ్వసించిన రెండు దేశాలమధ్యనే సహజీవనము వుంటుంది. ఒక దేశం ఈ సహజీవన సూత్రాన్ని విశ్వసించక ఆ సూత్రాన్ని ఉల్లంఘించివస్తుండు, ప్రపంచానికి పంచశీలను ప్రబోధించడంలో అర్థమేమున్నా వుందా?

చైనా పంచశీలను ఉల్లంఘించి 12 వేల చదరపుమైళ్లు భారత ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నది. కాని దాదాపు 6 ఏండ్లవరకు ఈ ఆక్రమణను గూర్చి తెలియదు. ప్రధాని నెహ్రూలాంటివారు పంచశీల సూత్రాలను ప్రబోధిస్తూనే వున్నారు.

ప్రధాని నెహ్రూ ప్రపంచాభిప్రాయంకుండు నిలవాలి. ఏవిధమైన ఆక్షేపణ లేకుండా ఈ 12 వేల చదరపుమైళ్ల ప్రాంతాన్ని ఆక్రమించుకునేందుకు చైనాను ఎందుకు అనుమతించారు? అన్న ప్రశ్నకు చరిత్రే జవాబీయవలసి వుంది. అయినప్పటికి యితర విషయాలతో సతమతమవుతున్న ప్రధానికి ఈ ఆక్రమణను గురించిన సమాచారం తెలియకపోయే అవకాశం వుంది. పవిత్రమైన భారత భూభాగంపై జరిగిన ఈ ఆక్రమణ విధిగా రక్షణ మంత్రి తెలిసికొని వుండాలి. 1950 లో టిబెట్‌ను చైనా ఆక్రమించుకున్నప్పుడే, ఆ దేశంవల్ల భారత్‌కు వుండే ప్రమాద విషయమై "కండ్లుమూసుకొని" వుండటమే మన యీ నష్టానికి (ఆక్రమిత ప్రాంతం) కారణము. టిబెట్‌పై చైనా ఆక్రమణ జరిగినప్పుడు పార్లమెంటులో "చైనా విమానదళాలు ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ప్రవేశిస్తే భారత్ ఏమి చర్యలుతీసుకుంటుందని" నెహ్రూను అడిగాను. చైనా భారత్‌తో స్నేహంగావున్న శాంతియుత దేశమని, భారత్‌పై దాడిచేయదని శ్రీ నెహ్రూ చెప్పారు.

టిబెట్ స్వతంత్రదేశము కాదని, చైనాకబడిన జమీందారీ దేశము గనుక ప్రపంచంలో స్వతంత్రంగా వుండలేదని శ్రీ నెహ్రూ అప్పుడు చెప్పారు. విదేశాల ఆక్రమణకు సామ్రాజ్యవాద దేశాలు పాలుకుండిన కారణాన్నే శ్రీ నెహ్రూ పేర్కొని టిబెట్ ఆక్రమణను సమర్థించారు.

విదేశవిధానంలో కొరవడిన ఈ వ్యూహమూ, ఎత్తుగడల ఫలితంగానే పాకిస్తాన్, శ్రీలంక, తూర్పు గోవాలతో కూడా భారత్‌కు వివాద మేర్పడింది. 24 గంటల్లోనే గోవా విమోచనను సాధించవచ్చని ప్రధాని పార్లమెంటులో చాలాసార్లు చెప్పారు. కాని గురుదృష్టవశాత్తు యింతవరకు శ్రీ నెహ్రూకు ఆ 24 గంటలకాలం లభించలేదు.

నాగర్ హవేలి ప్రజలు దాస్యవిముక్తం కాందినా, నాగర్ హవేలిని భారత యూనియన్‌లో కలుపుకోడానికి భారత ప్రభుత్వానికి 6 ఏండ్లు పట్టింది. అయినే ప్రభుత్వం యిప్పుడెందుకు నాగర్ హవేలీని కలుపుకుంది? అంటే ఎన్నికలు దగ్గర పడున్నాయి. అధికారంలో వున్నపార్టీ ఈ పాకుతో ఓట్లు పొందదలచింది.

దేశంలో భాషా సమస్యను లేకపోయింది నాయకులు, రాజకీయపక్షాలే. ప్రజలుకాదు. భాషా సమస్యను పరిష్కరించాలని మనకుంటే పరునిముహూర్తాల్లో పరిష్కరించవచ్చు.

సిరాలియోన్‌కు సమితి సభ్యత్వం

భద్రతామండలి సిఫార్సు

మంగోలియాపై నిర్ణయం: పచ్చేసోమవారానికి వాయిదా

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 27: సిరాలియోన్‌కు సమితిలో సభ్యత్వం ఇవ్వవలసిందిగా భద్రతామండలి రాత్రి ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది.

మంగోలియా, మౌరిటేనియాల దరఖాస్తులపై చర్చనూ, నిర్ణయాన్ని వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

ఈ మూడు దేశాల దరఖాస్తులను పరిశీలించేందుకు మండలి రాత్రి సమావేశమైంది.

సిరాలియోన్ దరఖాస్తును బ్రిటన్, శ్రీలంక, లైబీరియాలు, మంగోలియా దరఖాస్తును సోవియట్ యూనియనూ, మౌరిటేనియా దరఖాస్తును ఫ్రాన్సూ ప్రతిపాదించాయి.

మండలికి అందిన వరసలో అయితే ముందు మౌరిటేనియా తర్వాత మంగోలియా, చివరకు సిరాలియోన్‌ల దరఖాస్తులు పరిశీలింపబడవలసి వుంది. వీటిలో దేనిని ముందు పరిశీలించాలనే విషయంలోకూడా పెద్దచర్చ జరిగింది. అయితే సిరాలియోన్ గురించి అభిప్రాయ భేదం ఏమీలేదు. మిగతా రెండింటి విషయంలోనే మంగోలియా దరఖాస్తును ముందు పరిశీలించాలని ఫ్రాన్సు పట్టుబట్టాయి. తుదకు సిరాలియోన్ దరఖాస్తును, శ్రీలంక, బ్రిటన్ కోరికపై, మౌరిటేనియా దరఖాస్తు పరిశీలించటానికి అంతా ఒప్పుకొన్నారు. మిగతా వాటి విషయంలో వోటు తీసుకోగా సోవియట్ యూనియన్ వీగిపోయింది.

దరిమిలాను సోవియట్ ప్రతిపాదనపై, చర్చా, ప్రసంగాలూ ఏమీలేకుండానే, తొలుత తీసుకోబోయే నిర్ణయాలు జరిగాయి.

సిరాలియోన్ సమితిలో 100-వ దేశం అవుతోంది.

మురుగు కాల్వలో పడవ ప్రమాదం

6 గురు స్త్రీల మృత్యువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 27: తూర్పుగోదావరిజిల్లా, అంబాజీపేట దగ్గర మురుగు కాలవలో నాటుపడవ మునిగి నందున అందులో ప్రయాణం చేస్తున్న ఆరుగురుస్త్రీలు మునిగి పోయినట్టు ఇక్కడికి అందిన వర్తమానముద్వారా తెలుస్తున్నది.

భారత అమెరికాల వ్యాపార పరిస్థితి

ఉభయదేశాల ఆర్థికమంత్రుల చర్చ

వాషింగ్టన్, సెప్టెంబరు 27: ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, అమెరికా ఖజానా మంత్రివిన శ్రీ డిల్లన్ డిల్లా 5తో ఒక గంట సేపు సమావేశమై ఉభయదేశాలలోని ఆర్థిక స్థితిగతులు, వ్యాపారం, ఎగుమతి దిగుమతులు యిల్లాంటి విషయాలమీద ముచ్చటించారు.

సమావేశానంతరం "పరస్పరం అభిప్రాయాలు వ్యక్తం చేసుకున్నాం. వేరే మీటింగేదీ లేదు" అన్నారు శ్రీ దేశాయి.

అటుతర్వాత డిల్లాన్ శ్రీ దేశాయిల సంయుక్త ప్రకటనకూడా ప్రత్యేకమైన సంప్రతింపులు ఏమీ జరగలేదనే తెలియజేస్తున్నది. ఈ ప్రతినిధులిద్దరూ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్‌తో విందులో పాల్గొన్నారు.

విశాఖ రేవులో సమ్మె విరమణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 27 రేవులో నౌకలకు సరుకులు ఎక్కే, దించే కార్మికులు నిన్న సాయంకాలంనుంచి సమ్మె విరమించారు. శనివారంనుంచి రేవులో పేచీవున్న మహాషీర్, క్లాన్సు ఫర్ లాండ్ నౌకలు సరుకులను దించకుండానే వెళ్లిపోయాయి.

ఎన్నికలంలో జాతీయ హార్బరు బోర్డు సమావేశానికి వెళ్లిన రేవు కార్మికబోర్డు అధ్యక్షుడు సోమవారం సాయంకాలం ఇక్కడికి వచ్చి, పూర్తి దన్నుపు జరిగేలాగా లేబరు ఆఫీసరు జారీచేసిన పనివారి పస్పెన్షను ఉత్తర్వును నిలుపుచేయడంతో కార్మికులు సమ్మె విరమించారు.

జేవు కార్మికులబోర్డు ఉపాధ్యక్షుడు, కార్య నిర్వాహకాధికారి పదవులకు ఇంకా నియామకాలు జరగలేదు. ఇవి జరిగినప్పుడు నౌకా వ్యాపారులకు ఇంతగా నష్టం, ఆలస్యాలు సంభవించేవి కావని ప్రీమరీ ఏజెంట్లు, నౌకా వాణిజ్యం ప్రతినిధులు భావిస్తున్నారు.

హామర్ షెల్డ్ మృతికి బ్రిటన్ కుమ్మక్కుందని ఎవరూ అనలేరు

భారత ప్రభుత్వ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ నుర్మరణానికి లోను కావటంలో బ్రిటన్ ప్రమేయం ఉన్నదన్న సూచన లేదా ఆరోపణ కేవలం అసంబద్ధమైన కట్టుకథగా విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి నేడు అభివర్ణించారు.

ఈ అంశంపై ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్‌లమధ్య యిరువురి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగివున్నాయనిఆయన చెప్పారు.

కాంగోలో ఐక్యరాజ్యసమితి అనుసరించవలసిన విధానాన్నిగురించి బ్రిటిష్, భారత ప్రభుత్వాలమధ్య సంప్రతింపులు జరిగినట్లు వచ్చిన వార్తలు ఊహాగానం మాత్రమేనని ఆయన అన్నారు.

"కిందటి విలేఖరుల గోష్ఠిలో ప్రధాన మంత్రి యీ విభేదాలనుగురించి ప్రస్తావించి ఉన్నారు కాని శ్రీ హామర్ షెల్డ్ దుర్మరణం పాలుకావటంలో బ్రిటన్‌కు భాగమేమైనా ఉండవచ్చునని భారత ప్రభుత్వంలో ఎవరూ ఎన్నడూ సూచించి ఉండలేదు. ఈ విషాద సంఘటనలో బ్రిటన్‌కు ప్రమేయం ఉన్నదనే ఎలాంటి సూచనగాని, లేదా ఆరోపణగాని కేవలం అసంబద్ధమైన కట్టుకథ అవుతుంది" అని తెలుపుతూ భారత విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి, ఒక ప్రకటన చదివారు. ఈ ప్రకటనను ఆయన తయారుచేసుకొని వచ్చారు.

"స్వతంత్రమైన సమైక్య కాంగోను బలపరుస్తూ, విదేశ సైన్యాన్ని, కిరాయి సైనికులను తొలగించాలన్న తన విధానాన్ని బ్రిటన్ పునరుద్ఘాటించినందుకు భారత ప్రభుత్వం హర్షిస్తున్నది." అని ఆయన తెలియజేశారు.

ఇక్కడ బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాన్‌గోర్ బూత్ నిన్న విదేశాంగ కార్యాలయానికివెళ్ళి, విదేశాంగ కార్యదర్శి శ్రీ యస్. జె. దేశాయ్‌తో 40 నిముషాల పాటు మాట్లాడారు.

నేపాల్ రాజు చైనా ప్రయాణం

కలకత్తా, సెప్టెంబరు 26: చైనా పీపుల్స్ రిపబ్లిక్ ప్రభుత్వం ఆహ్వానం మీద అక్కడ పెడుతున్న నేపాలు మహారాజు మహేంద్రా, నేటి మధ్యాహ్నం విమానంలో యిక్కణ్ణుంచి హాంకాంగ్‌కు బయలుదేరి వెళ్లేరు.

పదిహేను రోజుల తర్వాత తిరిగి వచ్చేటప్పుడు ఆయన మంగోలియాను సందర్శిస్తారు. ఎవరెస్టు శిఖరం ఎవరిదీ అన్న సమస్యను యీ పర్యటనలో చైనాలో చర్చించవచ్చునట.

అమెరికా పెట్రోల్ నౌక దగ్ధం: 21 మందికి గాయాలు

మోర్ హెడ్ (ఉత్తరకరోలినా), సెప్టెంబర్ 27:

నిన్నరాత్రి ఇక్కడ పెట్రోలుకు నిప్పు అంటుకొని అమెరికా నావల్ టాంకర్ ఒకటి పేలిపోయింది. ఈ తైలవాహకనౌకలో విమానాలకు వాడే 60 వేలటన్నుల మేలురకము పెట్రోలు వున్నది.

అందులోవున్న ఒకడు చనిపోయాడు. 21 మంది గాయపడ్డారు. టాంకర్‌లోని సరుకు తగులబడి సంభవించిన ప్రేలుళ్లకు మోర్ హెడ్ నగరం గజగజలాడిపోయింది. మండుతూవున్న పెట్రోలు హోరున అంతా ప్రాకి క్వేలోవున్న నూనె గిడ్డంగులకుకూడా ప్రమాదము ఏర్పడింది. రైల్వేమార్గముమీద నూనెతోవున్న ట్రక్కులు కూడా తగులబడిపోతాయేమోనని అనిపించింది.

బెర్లిన్ సమస్య పైరుళిపింపులు మానకపోతే విపత్తు సంభవం

పాశ్చాత్యులకు రష్యా బెదరింపు: కెనెడీ నిరాయుధపథకం తిరస్కృతి

సమితికార్యాలయం (న్యూయార్కు), సెప్టెంబర్ 27:

బెర్లిన్ విషయంలో పాశ్చాత్యులు యిదే విధంగా కత్తులు ఝుళిపిస్తూ, బెదిరిస్తూ ఉంటే పరిస్థితి ఎప్పుడు హద్దుదాటి పోయేదీ ఎవరూ చెప్పలేరని సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీగ్రోమికో హెచ్చరించారు.

పశ్చిమ బెర్లిన్ యుద్ధప్రమాదానికి స్థావరమై పోయిందనీ నిప్పులు కురిపిస్తున్న అగ్నిపర్వతంమీదిరి అది ఏక్షణంలోనైనా భగ్నమవవచ్చునని సమితి సర్వప్రతినిధి సభలో ప్రసంగిస్తూ శ్రీ గ్రోమికో పేర్కొన్నారు.

పశ్చిమ బెర్లిన్‌కు బయటి ప్రపంచంతోగల సంబంధాలను, రవాణా మార్గాలను కొనసాగించటానికి రష్యా సుముఖంగా ఉన్నదనికూడా ఆయన స్పష్టం చేశారు.

సంపూర్ణ నిరాయుధీకరణను సాధించటంలో శాంతిని గురించి పోటీపడవలసినదిగా అగ్రరాజ్యాలు కెనెడి, మొన్న రష్యాను ఉద్దేశించి చేసిన సవాలును 14 వేల పదాలుగల తన ప్రసంగంలో శ్రీ గ్రోమికో ఎక్కడా ప్రస్తావించనే లేదు.

అయితే శ్రీ కెనెడీ సమీక్షించిన కొన్ని విధానాలకుమాత్రం ఆయన సమాధానం చెప్పారు.

సంపూర్ణ నిరాయుధీకరణపై అమెరికా, రష్యాలు పరస్పరం ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొనటం వల్ల కొన్ని నిర్దిష్ట ఫలితాలు చేకూరాయన్నారు.

ఉత్తరోత్తరా నిరాయుధీకరణ సంప్రతింపులు ఏ సిద్ధాంతాలపై జరుగవలసిందీ సూచించే ఒక సమిష్టి ప్రకటనను సోవియట్ విదేశాంగమంత్రి ముచ్చటించారు.

తిరుపరి చర్చలకు యిది ఒక సాధనం కాగలదన్నారు. అయితే ముందర రాదబాట ఉన్నట్లు యీ ప్రకటన సూచిస్తున్నదనటం విపరీతమైన ఆశాభావాన్ని కలిగించినట్లు అవుతుందని సోవియట్ ప్రతినిధి చెప్పారు.

శ్రీ గ్రోమికో, జర్మన్ సమస్యకు దాదాపు రెండువేల పదాలు వినియోగించినప్పటికీ యీ అంశంపై సోవియట్ యూనియన్ ప్రదర్శిస్తున్న వైఖరిలో ఎలాంటి మార్పునూ కాలేదని పరిశీలకులు తెలియజేశారు.

ఈ సంవత్సరాంతంలో తూర్పుజర్మనీతో ఒక శాంతి ఒడంబడిక కుదుర్చుకొనవున్నట్లు బెర్లిన్‌ను గురించిన తన ప్రస్తావనలలో శ్రీ గ్రోమికో ఎక్కడా తెలిపిఉండలేదనికూడా పేర్కొన్నారు.

బెర్లిన్‌ను గురించిన సోవియట్ ప్రతిపాదనలు, సంప్రతింపులద్వారా యీ సమస్యను పరిష్కరించాలని హృదయపూర్వకంగా వాంఛిస్తున్న వారికి ఒక సాధనాపాయాన్ని సూచిస్తున్నాయనీ ఆయన తెలిపారు.

ఇంకా బలసవాదము, శ్రీ హామర్ షెల్డ్ మృతిపై సమితి రాజ్యాంగబద్ధత గురించి తటస్థించిన ప్రతిష్టంభన, అణ్వస్త్ర పరీక్షలు, శాంతియుత సహజీవనము మొదలైన అంశాలనుగూడా ఆయన ప్రస్తావించారు.

సమితి ప్రతిష్టంభనపై మాట్లాడుతూ సమితి సచివాలయానికి 'కార్యదర్శి త్రయాన్ని' నియమించాల్సి సోవియట్ ప్రతిపాదనను శ్రీ గ్రోమికో పునరుద్ఘాటించారు.

ఈ సమస్యలకు తాత్కాలిక పరిష్కారమార్గాన్ని సాధించేందుకు భద్రతామండలి ముందు యత్నించాలన్నారు.

రష్యా, అణ్వస్త్రపరీక్షలను పునరుద్ధరించటాన్ని గురించి ప్రస్తావిస్తూ సోవియట్ విదేశాంగమంత్రి యింకా యీ విధంగా తెలియజేశారు: "దీనివల్ల యుద్ధప్రమాదం తగ్గింది.

"అణ్వస్త్రప్రయోగాల నిలుపుదల సమగ్ర నిరాయుధీకరణ ఒప్పందంలో ఒక అంశంగా ఉండాలి. ఈ అంశాలను వేరుచేయకూడదని పాశ్చాత్యులు పట్టు పట్టుతున్నారు."

మానవజాతి ఆరోగ్యాన్నిగురించి పాశ్చాత్యరాజ్యాలు చెంగుతున్న కృత్రిమను ఆందోళనను ఆయన ఖండించారు. అమెరికా బ్రిటన్‌లు వాతావరణాన్ని తమ కలుషితంచేస్తూ అణు రజోపాతంతో సముద్రాలను విషప్రాయంచేసినప్పుడు వారు ఇదేవిధంగా ఎందుకు ఆందోళన చెందలేదు? అని శ్రీ గ్రోమికో ప్రశ్నించారు.

జర్మన్ శాంతి సంధినిగురించిన సోవియట్ ముసాయిదాను ఆయా దేశాలకు రెండు సంవత్సరాలక్రింపటి యిచ్చి ఉన్నామంటూ దానిని తీవ్రంగా పరిశీలించి శాంతిసమావేశాన్ని పిలవటానికి కావలసినంత వ్యవధి యివ్వబడ్డదని ఆయన అన్నారు.

"అలాంటి ఒక ఒప్పందంవల్ల యుద్ధము, శాంతి-యీ రెంటిలో ఏదీ ఉండవలసిందీ తేలిపోతుంది." ఈ విషయంలో తటస్థరాజ్యాలంటూ ఉండే అవకాశంలేదు. మితిమీరిన సమితి కూడా తటస్థంగా తనకేమీ పట్టనట్లు కేవలం చూస్తూ వూరుకునే వీల్లేదు. అట్లా వూరుకోరాదు కూడా! అని సోవియట్ విదేశాంగమంత్రి స్పష్టం చేశారు.

రష్యావైఖరిలో మార్పులేదు: భారతప్రతినిధి ఝా వ్యాఖ్య

సమితిలో భారత శాశ్వతప్రతినిధి శ్రీ సి. యస్. ఝా మాట్లాడుతూ సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో కొంత సౌమ్యమైన భాషలోనే అయినప్పటికీ సోవియట్ వైఖరిని మరొక సారి వ్యక్తీకరించారనీ, అట్లా చేయటం చాలా ముఖ్యమనీ తెలియజేశారు.

ప్రధాన సమస్యలపట్ల సోవియట్ వైఖరిలో ఎలాంటి మార్పునుకూడా తాను కనిపెట్టలేక పోయానన్నారు.

సమితి సేన వైదొలగాలని కటాంగా పునరుద్ఘాటన

అదౌలా షోంబేలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు

ఎలిజబెత్ విల్లే, సెప్టెంబరు 27: కటాంగాలోని సమితి సేనలను అన్నిటినీ ఉపసంహరించాలనీ రాత్రి జరిగిన యుద్ధవిరమణ పర్యవేక్షకసంఘపు తొలిసమావేశంలో తాము కోరినట్లు కటాంగా విదేశాంగమంత్రి ఎవరిస్టేకింబా చెప్పారు.

సమితి ప్రధాన కార్యాలయం (న్యూయార్కు) నుంచి ఇంగుకు తన సమాధానం వస్తేగాని ఈ సంఘం ఇక మళ్ళీ సమావేశం కావటం అనవసరమని కూడా ఆయన అన్నారు.

సమితితిరపున రాత్రి సమావేశంలో పాల్గొన్న శ్రీ మహమ్మద్ ఖియారీ ఈ విషయమేమీ చెప్పలేదు. లాంఛనంగా ప్రకటనలు జరిగాయని మాత్రమే అన్నారు.

దీనికిముందు ఇక్కడి సమితి ప్రధాన ప్రతినిధి డాక్టర్ ఓబ్రీన్, కాంగో కేంద్ర ప్రభుత్వంతో సంప్రతింపులకు ఒక ప్రతినిధివర్గాన్ని లియోపాల్ విల్లే పంపేందుకు కటంగా అధ్యక్షుడు షోంబే సుముఖంగా వున్నట్లు చెప్పారు.

అయితే ఉభయపక్షాలూ ఒకరితో ఒకరు మాట్లాడుకొనటం ఎప్పుడు జరిగేదీ మొదలైన వివరాలేమీ తమకు తెలియదన్నారు.

కటంగా అధికారులు ఈ విషయాన్ని ధృవపరచలేదు. కాని ప్రధాని అదౌలాకూ, అధ్యక్షుడు షోంబేకీ, వెనుకటి ఫ్రెంచి కాంగో ప్రభుత్వంద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు మామూలుగా విశ్వసనీయమని భావించబడేవర్గాలద్వారా తెలిసింది.

విదేశస్థులపై నిఘా

ఇదిట్లా వుండగా, కేంద్రప్రభుత్వం లియోపాల్డ్ విల్లేలోని విదేశీయులందరిపై నిఘా విధించింది. షోంబే అనుకూలురైన కిరాయి సైనికులు గ్రామాలలోకి చాటుగా, మాటుగా చొరబడుతున్నారన్న సంగతి తెలిసినమీదట ఈ ఉత్తరువు చేశారు.

నాలుగురోజులుగా బెల్జియం దేశీయులూ, ఇతర దేశీయులూ లియోపాల్డ్‌విల్లే అదేపనిగా వస్తున్నారు. వీరిలో చాలామంది షోంబే ఏజెంట్లు అయివుంటారనీ, ఏ తీవ్రతర అయినా వీరు విద్రోహచర్యలకు తలపడవచ్చుననీ రక్షణశాఖ అనుమానిస్తున్నది. నిఘా ఉత్తరువు జారీ కావటంతోటే ఈ శాఖవారు ఇంటింటికీ వెళ్ళి విదేశీయులెవరున్నదీ సోదాచేయటం ప్రారంభించారు. అంతేకాక వారి చహరా ఒక కన్నువేసి వుంచుతున్నారు.

ప్రభుత్వం ఈ విదేశీయుల రాకనుగురించి సమితి అధికారులకుకూడా తెల్పి, రాజధానిలో శాంతిభద్రతల పరంగాను సమితి సహాయాన్ని కోరినట్లుకూడా తెలిసింది.

హోటళ్ళ, కటంగాను ఆక్రమించటానికి జనరల్ మొబుటూసేనలు కదిలాయన్న దాఖలాలు లియోపాల్డ్‌విల్లేలో ఏ మాత్రం కనిపించటంలేదు. సేనలను కటంగా మీదికి పంపేందుకు రవాణాసౌకర్యం కలిగించవలసిందిగా ప్రభుత్వం సమితిని కోరిందనేదిమాత్రం స్పష్టం. స్టాన్లీవిల్లే నుంచి సెనెగాలీ కొందరు లియోపాల్డ్‌విల్లే వచ్చి, కటంగాను ఏ విధంగా లొంగదీసుకోవటమూ అని ఆలోచిస్తున్నట్లుకూడా తెలిసింది.

అస్సాం, నాగప్రాంతాల్లో నెహ్రూ పర్యటన

షిల్లాంగ్, సెప్టెంబర్ 26: అస్సాం ప్రధానమంత్రి శ్రీ బిమల ప్రసాద్ గత వారం ఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని నెహ్రూను అస్సాం రావల్సిందిగా ఆహ్వానించారు. తాను అక్టోబరులో గాని నవంబరు తొలివారంలోగాని అస్సాం వస్తాననీ, ప్రాంతాల పర్యటనకు రాగలనని శ్రీ నెహ్రూ చెప్పారు.

బడిపిల్లలకు యూనిఫారంలు

జగజ్జీవనరాం ప్రకటన

జైపూర్, సెప్టెంబరు 26: రైల్వే ప్రైమరీ బడిపిల్లలకు యూనిఫారం దుస్తులనిచ్చే కార్యక్రమం భారతరైల్వే శాఖ మొదలెట్టిందని శ్రీ జగజ్జీవనరాం నేడిక్కడ చెప్పేరు.

రైల్వే పనివారల శ్రమదానంతో కట్టిన ఒక మిడిల్ స్కూలుకు పునాది రాయివేస్తూ ఆయన యిలా అన్నారు.

"మనదేశంలో బీద గొప్పల నేడా ఆయా వ్యక్తుల దుస్తులనించే తెలిసిపోతుంది. అంచేత అవసరమైన ఆవకాశాలు లభించగానే దేశంలోని పిల్లందరికీ ఒకేవిధమైన తిండి, దుస్తులయిచ్చేందుకు ప్రభుత్వమూ, సంఘమూ, రెండూ పూనుకోవాలి'-యూనిఫారం బడిపిల్లల్లో ఏకీభావాన్ని పెంపొందిస్తుంది. లేపోతే బీదపిల్లలు గొప్పపిల్లలు అనే భేదం కలిగి ఆయా పిల్లల మనఃప్రవృత్తి మీద చెడ్డ ఫలితాలనిస్తుంది."

కార్మికులకు విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కార్మికుల విద్యావసతి కాలక్రింద వచ్చే అయిదేళ్ళలో రు. 2 కోట్ల ఖర్చుతో దాదాపు 8 లక్షలమంది పారిశ్రామిక కార్మికులకు శిక్షణ యివ్వబడుతుందని కేంద్ర ప్రణాళిక కార్మిక శాఖలమంత్రి శ్రీ సుబ్బారావు నందా నిన్న కేంద్ర కార్మిక విద్యాబోర్డు వార్షిక సమావేశంలో మాట్లాడుతూ వెల్లడించారు.

11,800 మంది కార్మికులకు యిదివరకే శిక్షణ యిచ్చారని, 7,500 మంది శిక్షణ యిస్తున్నారని, 12 ప్రాంతీయ కేంద్రాలను నెలకొల్పారని, 1250 మంది కార్మికోపాధ్యాయులకు బోధనా వారు శిక్షణ నిచ్చారని శ్రీ నందా వెల్లడించారు.

కార్మికులు సాంఘిక పరిస్థితుల కనుగుణంగా సదుపయోగపడగలిగినప్పుడే ప్రణాళికలు విజయవంతం కావలనని, అందుకే ఈ కార్యక్రమాలు రూపొందించామని శ్రీ నందా వివరించారు.

రాజకీయపక్షాలకు దశసూత్ర నియమావళి

సర్వోదయ మండలి ప్రతిపాదన: బీహార్‌లో నాయకుల చర్చ

పాట్నా, సెప్టెంబరు 27: నిన్న రాత్రి యిక్కడ జరిగిన రాజకీయప్రతినిధుల సమావేశంలో బీహారు సర్వోదయ మండలి ప్రతిపాదించిన దశసూత్రవిధానంమీద చర్చజరిగింది. రాజకీయపార్టీల సత్ప్రవర్తనను వ్యక్తంచేసే యీ ప్రణాళిక వర్షపు శ్రీ రాయ్ బ్రిజ్ రాజ్ కృష్ణ అధ్యక్షతన వహించారు.

చాలామంది ప్రతినిధులు యీ సూత్రావళిని అంగీకరించినప్పటికీ, తమ తమ పార్టీ అధిపతులతో చర్చించనిదే ఎటూ చెప్పలేమన్న భావాన్ని వ్యక్తం చేశారు.

దశ సూత్రావళి యిలా వుంది. (1) రాజకీయమైన ఆందోళన సాగిస్తూ ఒక పార్టీ రెండోదానిని విమర్శించేటప్పుడు పార్టీ విధానాలను కార్యక్రమాలను విమర్శించవచ్చునుగాని వ్యక్తులను వారి జీవితాలను దండించరాదు.

(2) రాష్ట్ర, మత, భాషా, కుల, వేధాలలో దేనినీ ఏ పార్టీకూడా రేకెత్తించకూడదు. తమ ప్రచారాన్ని వీటికి అతీతంగా వుంచుకోవాలి.

(3) ఒకపార్టీ ప్రచారోద్యమంలోగాని సాగించే వుత్సవాలలోగాని మరో పార్టీ అల్లరిచేయడం, ఆటంకపరచడం చేయకూడదు.

(4) ఎన్నికల ప్రచారానికి 18 సంవత్సరాలలోపు వయస్సు వారిని వినియోగించకూడదు.

(5) తతిమ్మా పార్టీలు నిషేధించిన వ్యక్తికి, ఏ పార్టీకూడా ఎన్నికటిక్కెట్టు యివ్వకూడదు.

(6) శాసనసభకు, పార్లమెంటుకు ఎన్నికైన వ్యక్తికి మరోపార్టీ- అతగాడు ఎన్నికైన పార్టీనుంచి రాజీనామాచేసే వంతవరకు తన సభ్యత్వం యివ్వరాదు.

(7) దొంగనోట్లు సంపాదించడం-లంచగొండితనం మద్యపానంలాంటి పనులతోగాని, భయపెట్టిగాని వోట్లు పుచ్చుకోకూడదు.

(8) ఎన్నికల ప్రచారానికి అన్ని పార్టీలకు ఒకేవేదిక అంటే ప్రచారావకాశాలు సమానంగా వుండాలి.

(9) ఏ పార్టీ కూడా మరోపార్టీ పతాకాన్నిగాని ఎన్నికల గుర్తునిగాని అవమానించరాదు.

(10) అన్నిపార్టీల సభ్యులు యీ నియమావళిని పాటించాలి. అలాచేయని వారిమీద ఆ పార్టీ చర్య తీసుకోవాలి.

భారత ప్రభుత్వానికి అమెరికా నిరాయుధపథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రేత్ నేడిక్కడ విదేశాంగ కార్యదర్శి శ్రీ దేశాయిని కల్సుకొని, అమెరికా ప్రతిపాదించిన నిరాయుధీకరణ పత్రాలను, ఐక్యరాజ్య సమితిలో శ్రీ కెనడీచేసిన ప్రసంగాన్నీ అందజేశారు.

దేశభాషలకు దేవనాగరి

జాతీయసమైక్యతా సంఘ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: భారత దేశంలో అన్నిభాషలకు ఉమ్మడిలిపిగా దేవనాగరిని స్వీకరించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ జాతీయసమైక్యతా సంఘం ఆమోదించింది.

ఇవాళ 8½ గంటలపేపు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన సమావేశమై జాతీయసమైక్యతా సంఘం ఈ విషయం చర్చించి జాతీయ సమైక్యతకు ఉమ్మడిగా అన్ని భాషలకు ఒకే లిపి ఉండటం అవసరమని, ఈ సంఘం అభిప్రాయపడినట్లు శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

దేవనాగరి లిపి విషయంవల్ల, ప్రాంతీయ భాషల అభివృద్ధి దెబ్బతింటుందేమోనన్న భయానికి తావులేకుండా, దేవనాగరిలోపాటు, ప్రాంతీయభాషా లిపికూడా వాడే ఏర్పాటుచేసుకోవచ్చని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

వీ

అమ్మకంపన్ను ఆఫీసర్ల అధికారాలు

కొత్తచట్టంలోని ఏర్పాట్లకు వర్తక వాణిజ్యవర్గాల నిరసన

బందరు, సెప్టెంబరు 24: అమ్మకం పన్నుల కొత్తచట్టం అమలుచేసే అధికారులకు విపరీతమైన అధికారాలు ఇచ్చారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మార్చుచేయాలని, లేకపోతే వర్తకులపై ఈ అధికారుల ఒత్తిడి పెరిగిపోగలదని వివరిస్తూ కృష్ణాజిల్లా వాణిజ్యసంఘంవారు ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు తంతి పంపారు. వీరి వినతులు రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆర్థికమంత్రికి కూడా అందజేశారు.

స్థానిక హోలుసేలు వ్యాపారస్థులు, కమీషన్ వర్తకసంఘం వారుకూడా ఇలాగే హైదరాబాదుకు తంతులు విజ్ఞప్తులు పంపారు.

విజయవాడ - తుని

విజయవాడ భాస్యం వర్తకుల సంఘ కార్యవర్గం తమ కార్యాలయంలో శ్రీ గజవల్లి కోటయ్య అధ్యక్షతతో సమావేశమై అమ్మకంపన్నుల కొత్తచట్టం పట్ల ఆందోళనను వ్యక్తంచేశారు. పాత చట్టం ప్రకారం ఒక పర్యాయం అధికారులచేత తనిఖీ చేయబడి, పన్ను విధించబడిన కాలాలు రాలున సంవత్సరాలలోపల వర్తకులు కారణాలున్నచో తిరిగి తనిఖీ చేయవచ్చు. కాని కొత్తచట్టం ప్రకారం ఆ వ్యవధిని ఆరేళ్లకు పెంచారు. ఈ కొత్తచట్టంవల్ల ప్రభుత్వానికి వర్తకులకు మధ్య ఏర్పడిన పన్నుపితా సంబంధాలకు భంగం కలుగుతుందని వాపోయారు.

తనిఖీ సంబంధాలు కొన్ని గ్రామాలలో ఏర్పాటుచేయడం, కొన్నిచోట్ల లేకపోవడం, అక్కడ వర్తకులు చేసిన పన్నులకు ఇచ్చిన రసీదులు వగైరాలలో వ్యత్యాసాలు ఇబ్బందులు గురించి గుంటూరు డిప్యూటీ కమిషనర్ యల్ టాక్స్ ఆఫీసరు వద్దకు తమ కార్యదర్శి శ్రీ ఆకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీ భాస్కరుని వర్తకసంఘం వారు కూడా లాయబారం పంపాలని తీర్మానించారు.

తుని దుకాణాల మూత

మాంస అమ్మకంమీద రక్షణ ప్రభుత్వం అమ్మకంపన్ను విధించినందుకు నిరసనగా తునిలోని మాంసం దుకాణాలు కట్టివేశారు. ఆ తరువాత వారి కార్యవర్గం సమావేశమై కొత్తగా విధించిన ఈ పన్నును తొలగించాలని కోరుతూ తీర్మానించారు.

అమెరికా సుధ్యప్రాచ్య నౌకాబలం అధిపతి రియల్ అడ్మిరల్ ఇ. బి. గ్రహామ్ మద్రాసుకు వచ్చారు. ఆ సందర్భంలో అడయారులోని నేవాసమాజాన్ని దర్శించి, అక్కడ ఒక కుఱ్ఱవానికి విమాన వాహక నౌక బొమ్మను బహూకరించారు.

రాష్ట్రవార్తలు

గుంటూరు జిల్లాలో గవర్నమెంటు బస్సులు

తెనాలినుంచి ఆరంభం

(స్వకీయ విలేఖరి)

తెనాలి, సెప్టెంబరు 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్డురవాణా కార్పొరేషన్ బస్సుల ఆరంభానికి నేటి ఉదయం గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో కొత్తగా ఏర్పరచిన డిపోలో ప్రారంభోత్సవం జరిగింది. పురపాలకసంఘం ఉపాధ్యక్షులు శ్రీ తివ్వా శ్రీరాములు "రిబ్బన్" కత్తిరించారు. శ్రీ వెంకటేశ్వరునిపూజ జరిగింది.

శ్రీ శ్రీరాములు రిబ్బన్ కత్తిరించడంతో, ఉదయం 5-30 గంటలకు తెనాలి కొల్లూరు తొలిబస్సు బయలు దేరివెళ్లింది. సూపర్ వైజరు శ్రీ భావనారాయణ ముందుగా శ్రీ శ్రీరాములకు, అసిస్టెంటు ట్రాఫిక్ మేనేజరు శ్రీ బి. నారాయణమూర్తికి పుష్పమాలలు సమర్పించారు.

నేటికి 18 రూట్లు జాతీయం చేశారు. రెండు కొత్త రూట్లు ఒకటి మంగళవారపుకు, రెండవది నీరాలకు కొత్తగా ఆరంభించారు. ఈ రూట్లలో ఇంతవరకు 10 కంపెనీలు బస్సులు నడిపేవి. వీనిలోని సిబ్బందిని ఆర్. టి. సి. సిబ్బందిగా తీసుకున్నారు. వీరిలో 28 మంది డ్రయివర్లు, 86 మంది కండక్టర్లు, 22 మంది క్లీనర్లు, 6 కంట్రోలర్లు, 5 కౌజువల్ కండక్టర్లు, 8 కౌజువల్ డ్రయివర్లు, 7 అసిస్టెంటు డిపోమేనేజర్లు, 4 మెకానిక్‌లు వున్నారు.

శ్రీ ఖుదుస్, డాక్టర్ కి చి

అమెరికా ప్రయాణం

విజయవాడ, సెప్టెంబర్ 26: రాష్ట్ర ప్రజారోగ్యశాఖ (మలేరియా) ప్రాంతీయ అసిస్టెంట్ డైరెక్టరు డాక్టర్ షా ఎస్. ఆర్. కాచి అమెరికాకు, వ్యాపారస్తులు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ ఇటలీకి వెడుతున్న సందర్భంగా భారత అమెరికా సాంస్కృతిక సంఘం తిరుపతి బ్రాంచ్‌లో సభ జరిగింది. సంఘాధ్యక్షుడు శ్రీ మెరిఫ్ హుస్సేన్ అహ్మద్ స్వాగతం చెప్పారు.

అమెరికాలో మలేరియా, ఫైలేరియా నిరోధనకు సంబంధించి శ్రీ కాచి పరిశీలన జరుపుతారు.

శ్రీ కుర్లల శ్రీరామమూర్తి, శ్రీ కొబ్బిడి సూర్యప్రకాశరావు మాట్లాడారు.

పొదుకూరు తాలూకాలో అనావృష్టి

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 26: ప్రొద్దుటూరు తాలూకాలో అనావృష్టివలన పేరుకుళ్లగ, కొర్రపైరు ఎండిపోవుచున్నవి. వరి నాటినది మొదలు ఇంతవరకు వర్షం రానందున పైరు పూర్తిగా ఈ పరిస్థితిలోనున్నది. 2,8నోజులలో వర్షము రాకున్న దుర్భిక్షపరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. (స్వ. వి.)

నాన్‌గెజిటెడ్ తహసిల్దార్లు

ప్రభుత్వ ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26: రాష్ట్రంలో నాన్‌గెజిటెడ్ తహసిల్దార్ల ఉద్యోగాలను 1-6-161 నుంచి గెజిటెడ్ ఉద్యోగాలుగా చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తరువు జారీ చేశారు. తహసిల్దార్లు, నేటివ్ మింటు తహసిల్దార్లు, ల్యాండురికార్డు అసిస్టెంట్లు, రెవిన్యూ అసిస్టెంట్లు, హుజూర్ శిరస్తాదార్లు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికార్లు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు, వీరందరివీ గెజిటెడ్ ఉద్యోగాలుగా నిర్ణయించారు.

జిల్లా పరిషత్తులలో ఉపకార్యదర్శులుగా పనిచేసే తహసిల్దార్ల ఉద్యోగాలనుకూడా గెజిటెడ్‌గా నిర్ణయించారు.

పుషిదర ఆహారపథకం అమలు తీరు

పరిశీలనకు ప్రత్యేకబృందం ఒరిస్సా పయనం

విజయవాడ, సెప్టెంబరు 26: ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ వ్యవసాయ సంస్థ, ఐక్యరాజ్య శిశుసంక్షేమనిధి సహకారముతో అమలు జరుగుతున్న ప్రూటీన్ కార్యక్రమమును పరిశీలించే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బృందమొకటి బయలుదేరి నేడు ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌కు వెళ్లారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కూడా నిరుడు ఈ పథకమును అమలు జరుపాలని నిశ్చయించి రు 86 లక్షలు కేటాయించి వున్నారు. ఇదిగాక ఐక్యరాజ్యసంక్షేమ నిధి వారు పరికరాల రూపములో రు 12 లక్షలు ఇచ్చారు.

ఈ ఉద్యోగుల బృందంలో ప్లానింగ్, స్థానికపాలన శాఖ అండర్ కార్యదర్శి శ్రీ రమేష్‌గోవర్, స్టేటు సూపరింటెండెంటు ఆఫీసరు డాక్టరు సి. రామచంద్ర, వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. రామారావు, ప్రజా సంబంధాలఉద్యోగి శ్రీ యన్. వి. నారాయణరావు, పుక్కుట పోషణ ఉద్యోగి శ్రీ ఎ.ఎల్. రామస్వామి వున్నారు.

విజయవాడ చిత్రకారుల సభ

విజయవాడ, సెప్టెంబరు 26: ఎన్.వి.కె.ఆర్. ప్రకటన సంస్థవారు నిన్న సాయంకాలం ఇక్కడ స్థానిక చిత్రకారుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

నవయుగ ఫిలిమ్స్ మేనేజరు శ్రీ కొట్టగడ్డ నరసయ్య మాట్లాడుతూ విజయవాడలో 'లే బోట్స్'కు, 'డిజైన్స్'కు సాలీనా లక్షరూపాయలను వివిధసంస్థలు ఖర్చుచేస్తున్నాయనీ, నమూనాలను పరిశీలించి, డిజైనులను శీఘ్రంగాను, శాస్త్రయుక్తంగాను సమకూర్చేందుకు కృషి చెయ్యాలనీ చిత్రకారులను ఆయన కోరారు. ఇప్పుడీ నగరంలోనిసంస్థలు మద్రాసుపై ఆధారపడి ఉన్నాయనీ, స్థానికంగా యీ ప్రావీణ్యం అభివృద్ధి చెందితే యిక్కడే యీ సామ్యఖర్చు కాగలదనీ అన్నారు.

ఇక్కడ ఈ సంవత్సరం జనవరినుండి ఇంతవరకు 12 మంది 700 లే బోట్స్ రూపొందించారనీ, వీటిలో పరిపూర్ణతే స్పష్టంగాలేదనీ అన్నారు.

భార్యాభర్తలు చిత్రాలకి సంబంధించి ఉత్తమ డిజైనులను వేసినందుకు ఎన్. వి. కె. ఆర్. సంస్థతరఫున ప్రియంతులు ఇ. వి. రమణయ్య, గిడుతూరి కృష్ణమూర్తికి కె రొక రు. 25 లను శ్రీ నరసయ్య బహూకరించారు.

శ్రీ ఎన్. బాబూ గాజేంద్రప్రసాద్ అభినందనలు తెలిపారు. (స్వ. వి.)

14 మందికి గాయాలు

హైదరాబాద్, సెప్టెంబరు 26: నిర్మల్ -కమాయిమధ్యనీతాగొందిఘాట్ దగ్గర శుక్రవారంనాడు బస్సు బోల్తాపడి 14 మంది ప్రయాణీకులు స్వల్పముగా గాయపడినట్లు ఆదిలాబాద్ జిల్లా పౌరసంబంధాల వుద్యోగినుండి అందిన సమాచారముద్వారా తెలుస్తున్నది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తము ఆస్పత్రిలో చేర్చారు.



రెంటిలో నొకటి - అసలైన ఇండియా కాఫీ, ప్రత్యేకంగా తారతమ్య మెరిగినవారికై తయారైనది. మరియు ఇతర సాంప్రదాయముల ననుసరింపగోరువారికై ఫ్రెంచి కాఫీ.

Stanes

PURE INDIAN COFFEE

STANES FRENCH

G. ST. 12

THE UNITED COFFEE SUPPLY COMPANY LIMITED, COIMBATORE.

ఆంధ్ర జనసంఘం ఎన్నికల సన్నాహం

5,000 మంది కార్యకర్తల సమీకరణకు శిబిరాలు

ఏలూరు, సెప్టెంబరు 26: ఆంధ్రప్రదేశ్‌లో 110 శాసనసభ సీట్లకు 15 లోకసభ సీట్లకు పోటీ చేయదలుస్తున్న ఆంధ్రప్రదేశ్ భారతీయ జనసంఘం ఎన్నికల ప్రచారానికి మొత్తం 5,000 మంది కార్యకర్తలను సమీకరించనున్నది. ఇందుకుగాను అక్టోబరు, నవంబరులలో జిల్లాలలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నది. అఖిల భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజపేయి, రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ జాపూడి యజ్ఞనారాయణ, కార్యదర్శి శ్రీ గోపాలరావు శ్రీ శాఖూర్, అఖిలభారతీ కార్యదర్శి పండిట్ దీనదయాళ్ రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించనున్నారు.

శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ అక్టోబరు 5 న విశాఖ, 6 న అనకాపల్లి, 7 రాజమండ్రి, 8 విజయవాడ, 9 కావలి, 10 గుంటూరు, 11 హైదరాబాదు, 12 వరంగల్లులలో పర్యటిస్తున్నారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళంజిల్లా జనసంఘం కార్యకర్తలు రాష్ట్రకార్యదర్శి శ్రీ గోపాలరావు శాఖూర్ అధ్యక్షతతో శ్రీకాకుళంలో సమావేశమై జిల్లాలో అయిదుగురు అభ్యర్థులను పోటీపెట్టాలని తీర్మానించారు. జిల్లా కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఎన్. రాజుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి

పశ్చిమగోదావరిజిల్లా జనసంఘ కార్యకర్తలు శ్రీ గోపాలరావు శాఖూర్ అధ్యక్షతతో భీమవరంలో సమావేశమై భీమవరం, ఏలూరు, పోలవరం, కొవ్వూరు, చింతలపూడి (రిజర్వు) సీట్లకు అభ్యర్థులను నిలబెట్టాలని తీర్మానించారు. జిల్లా కార్యదర్శి శ్రీ కె. ఎల్. నరసింహారావు, శ్రీ వి. బంగారరాజుకూడా ఈ సమావేశం పాల్గొన్నారు.

బొంబాయి, సెప్టెంబరు 22: కొబ్బరి పంటలో భారతదేశం ప్రపంచంలోకల్లా ద్వితీయ సాధనాన్ని అలంకరించింది. భారతదేశం ఏటా 41500 లక్షల కొబ్బరి కాయలను వుత్పత్తి చేస్తున్నది. ఈ పంట ప్రపంచంలోని మొత్తం కొబ్బరి పంటలో 25 శాతం.



పైలట్
సూపర్ సెట్
ముద్దులొలికే బహుమతి

పోటీలేని జంట - పైలట్ సూపర్ పెన్నూ, పోటుగా దక్కటి సన్నటి ప్రొపెల్లింగ్ పెన్సిలూను. పెన్నుకి బంగారు పూతపూసిన పాళీగాని 14 కారట్ బంగారు పాళీగాని తీసుకోవచ్చు. ఎంత ముక్కగా గట్టిగా వున్న కాగితం మీదనైనవరే సాఫీగా పారిపోతుంది. ఈ పెండింలో 'కెమీ-గోల్డ్' కాపరు - రకరకాల రంగులలో వుంటాయి. తక్కువ ఖర్చులో గొప్ప కానుక ఇవ్వదలచుకుంటే ఈ జంటను మించినదేదీ లేదు. విడిగాకూడా కొనుక్కోవచ్చు.

పైలట్ నీరా పోస్తే
పైలట్ పెన్
ఉత్తమోత్తమంగా
రాస్తుంది

TRADE P MARK

పైలట్ పెన్ కంపెనీ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
వ్యాపార కార్యాలయం:
కాపిటల్ సెంటర్, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
పోస్టరీ, రిజిస్టర్డ్ ఆఫీసు: కరిరేడు గ్రామం, పోలాల్ పోస్టు, రెడ్‌హిల్స్, చెంగల్‌పట్టు జిల్లా.
DWT/29. 134
అమ్మకము, సర్వీసు చేయువారు: పెంగ్విన్ పెన్ & కంపెనీ, ఎస్. ఎస్. సి. బోస్ రోడ్, మద్రాసు-1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras : 2 244 & 21747 Hyderabad 8703